
PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper




విజయవాడ, హైదరాబాద్ ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు సంపుటి : 01 సంచిక : 88 శనివారం , జూలై 04 , 2026 , పేజీలు - 8 వెల : 3 /-

## రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా

# మారుస్తా...

### - 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

● జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం ● సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం ● సీమలో పారాల్సింది రక్తం కాదు..నీళ్లు ● మావిగన్, విజయవాడ..రేపు మరేంటో..?

● జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు ● సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి






**జమ్మలమడుగు,జూలై 03 :** ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత విజయ నగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామిక పార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను

మిగతా2లో...

## అమర్‌నాథ్ యాత్రికులకు

# మోడీ శుభాకాంక్షలు

● యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి

● యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు



**న్యూఢిల్లీ,జూలై 03 :** అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగాని నేరుగా

మిగతా2లో...

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి

# కీలక అడుగు

- శంగవరపుకోటలో వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు
- రాష్ట్ర అభివృద్దికి కీలకం అన్న హోంమంత్రి అనిత



**విజయనగరం,జూలై 03 :** ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది. శుక్రవారం జిల్లాలోని శృంగవరపుకోటలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్ములమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి

మిగతా2లో...

## అల్పపీడన ప్రభావంతో

# భారీ వర్షాలు

- హెచ్చరించిన వాతావరణ శాఖ



**విశాఖపట్టణం,జూలై 03 :** ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

మిగతా2లో...

## లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు

# పూర్వ వైభవం

- పదేళ్ల నిర్వహణకు 4,500 కోట్లతో టెండర్లు.
- శాశ్వత సాగునీటి భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.



**జగ్గయ్యపేట, జూలై 03 :**రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చి 8.2 లక్షల ఎకరాలకు శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట నియోజకవర్గంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పర్యటించారు. 15 కోట్లతో అక్కడి వేదాద్రి కంచల

మిగతా2లో...

## భావ ప్రకటన స్వేఛ అంటే బూతుల ప్రచారమా?

సోషల్ మీడియాలో పవన్‌పై విమర్శలు తగవు


మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్



2లో

## పొగాకు కొనుగోళ్లలో సిండికేట్ నిర్ధారణ అయితే చర్యలు

టొబాకో బోర్డ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సూచన



**అమరావతి,జూలై 03 :** పొగాకు కొనుగోళ్లలో సిండికేట్ నిర్ధారణ అయితే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. అన్ని గ్రేడ్‌ల పొగాకును కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలన్నారు. వర్జీనియా పొగాకు కొనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని ఆక్షన్ ప్లాట్‌ఫారమ్‌లు వెంటనే ప్రారంభించాలని.. ప్రతి కంపెనీ తప్పనిసరిగా ఆక్షన్‌లో పాల్గొనాలన్నారు. పొగాకు రిజెక్షన్ రేటును కచ్చితంగా తగ్గించాలని ఆదేశించారు. కంపెనీలు సిండికేట్ అయి, మంచి బేల్స్‌పైనా సీలింగ్ పెట్టి ధరలు తగ్గిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కొనుగోళ్లపై టొబాకో బోర్డు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. టొబాకో బోర్డు

మిగతా2లో...

## అవినీతి, స్కామ్‌లకు

# చంద్రబాబు బ్లూప్రింట్

● అమరావతి రాష్ట్రానికి గుబండగా మారనుంది ● నిజానికి అక్కడి నేలలు కట్టడాలకు పనికిరావు ● అమరావతికి పెట్టే నిధుల్లో 10 శాతంతో మావిగన్ అద్భుతం ● మీడియా సమావేశంలో వైసిపి కో ఆర్డినేటర్ సజ్జల వ్యాఖ్యలు



**అమరావతి,జూలై 03 :** అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్ తయారుచేసుకున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. అమరావతి రాష్ట్రానికి గుదిబండ.. కానుందని, స్కామ్‌లు చేయడానికే అమరావతి పెట్టారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అమరావతిలో పెట్టే నిధుల్లో 10 శాతం మావిగన్‌లో పెట్టినా ఎంతో అభివృద్ధి చేయొచ్చన్నారు.

మిగతా2లో...

## అమరావతిపై పూటకో మాట.. నిమిషానికొక విష ప్రచారం

- మండిపడ్డ మంత్రి పార్థసారథి



**అమరావతి,జూలై 03 :** రాజధాని అమరావతిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ దృష్టిలో రాష్ట్రాన్ని నిలబెడితే విలన్.. కూల్చేస్తే హీరోలా? అని నిలదీశారు. సీఎం విలన్ ఎలా

మిగతా2లో...

PRGI NO: APTEL/26/A1204
కింగ్ డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

# రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖపట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసు కోవాలని కోరారు. స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటుతో రాయలసీమ చరిత్రలో నవశకం మొదలైంది. రాయలసీమ బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతా. రాయలసీమ అంటే కరవు నేల కాదు జలకళ కాబోతోందన్నారు. ఈ ప్రాంతం హార్టికల్చర్‌హబ్‌గా మారిపోయింది. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారింది. రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ అని చూపిస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో సీమకు అన్నీ మంచి రోజులే. రాయలసీమలో ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబరులో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా.. చిన్న భవనమైనా కట్టారా? అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం, 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగనుంది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ఎలాంట్‌తో ఏపీ.. ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు.. రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని అంతం చేశామని, సీమలో పారాల్సింది రక్తం కాదు.. సాగునీరు. ఫ్యాక్షనిజం పోయినప్పటికీ, నేరాలు చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం దురదృష్టకరం అన్నారు. విధ్వంసమే అజెండాగా పెట్టుకున్న ఒక వ్యక్తి రాష్ట్రానికి ఏం చేయగలరు. 2014లో అమరావతిని రాజధానిగా అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు, అయితే అధికారంలోకి వచ్చాక.. మూడు రాజధానులంటూ నవ్వులపాలు చేశారు. మావిగన్, విజయవాడ అంటూ మతిస్థిమితం లేని వ్యక్తిలా మాట్లాడుతున్నారు. రేపు ఇంకేమంటారో తెలియని పరిస్థితి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో రౌడీ మూకలు, గంజాయి బ్యాచ్‌లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోంది. ఇలాంటి అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం.' అని సీఎం తెలిపారు.

# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మి కులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపా రు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనల ను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచిం చారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తుల ను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుం బాలకు, యువ తకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భం గా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారం లో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాల న్నారు. దేశమే ప్రథమమనే భావనతో, మన బా ధ్యతలను ఏడాది పొడవునా నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించా లి. చివరగా, భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల రిపేర్లు, పది సంవత్సరాలు పాటు నిర్వహణ పనుల కోసం 4,500 కోట్లతో టెండర్లు పిలుస్తున్నట్లు రామానాయుడు చెప్పారు.వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగానికి 18 వేల కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయాడన్నారు. పోలవరం డయాఫ్రమ్వాల్, అన్నమయ్య తదితర ప్రాజెక్టుల విధ్వంసానికి జగన్ కారకుడు అయ్యాడు అన్నారు. నిర్వహణ పనులు కోసం ఐదేళ్లలో వైసిపి 200 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో రెండేళ్లలోనే 1200 కోట్లు ఖర్చు చేసినట్లు రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల కింద 8.2 లక్షలు ఎకరాలు ఆయకట్టు ఉండగా గొడ్డలి పార్టీ విధ్వంసం వల్ల నాలుగు లక్షల ఎకరాలు మూతపడింది అన్నారు. వైకాపా హయాంలో మరమ్మత్తులకు ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీములు మూతపడ్డాయి అన్నారు. రాష్ట్రంలో 1023 లిఫ్ట్ స్కీములు ఉంటే కేవలం 166 మాత్రమే పని చేస్తున్నాయని మంత్రి చెప్పారు. 2021 నుండి వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం పనిచేయపోవటానికి వైసిపి ప్రభుత్వ నిర్వాకమే కారణమని ఆయన అన్నారు. 15 కోట్లతో చేపడుతున్న ప్రస్తుత పునరుద్ధరణ పనులు పూర్తి అయితే జగ్గయ్య పేట, నందిగామ నియోజకవర్గాల్లోని 17,366 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించగలదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో, వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం నిర్వహణ కోసం, 5.36 కోట్లు ఖర్చు చేసి సాగునీరందించామని ఆయన గుర్తు చేశారు. 2027 ఖరీఫ్ సీజన్ నాటికి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో ఇరిగేషన్ రంగం విధ్వంస మైందనడానికి ఐడిసినే ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన ఉదహరించారు. రాజధాని విషయంలో జగన్ మావిగన్ అంటూ మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. పూటకో మాట, పేటకో మాట అన్న చందంగా ఉంది ఆయన తీరు అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని ఆహ్వానించి అధికారంలోకి వచ్చాక, మూడు రాజధానులు అంటూ మూడుముక్కలాటాడారు అన్నారు. తెలంగాణకు హైదరాబాదు, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధాని నగరాలుగా ఉంటూ లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్నాయన్నారు. అలాగే అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ గా ముఖ్యమంత్రి రూపకల్పన చేశారన్నారు. ఫలితంగా ఏటా లక్ష కోట్లు రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఈ లక్ష కోట్లతో 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు అన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యేలు శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్య, ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఐడీసీఎండి తిరుమల రావు, కెడిసి సిఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్

(మొదటి పేజీ తరువాయి)

మావిగన్‌పై వైఎస్ జగన్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ప్రపంచస్థాయి రాజధాని అన్న చంద్రబాబు ఇప్పుడు మున్సిపాలిటీ అంటున్నారు. రాజధానికి ప్రభుత్వ భూమి ఉంటే మంచిదని వైఎస్ జగన్ అన్నారు. అమరావతి నేల రాజధానికి పనికిరాదని గతంలో చాలా మంది చెప్పారు. అమరావతి నేల కుంగిపోతుంది.. ఇది ప్రమాదకరం. అమరావతి పూర్తి చేయాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదు. వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నలకు టీడీపీ నేతలు ఎక్కడైనా సమాధానం ఇస్తున్నారా? అంటూ సజ్జల ప్రశ్నించారు.'మావిగన్‌లో తక్షణ అభివృద్ధికి అవకాశం ఉంది. అమరావతి అప్పుల భారాన్ని రాష్ట్రం మోయలేదు. రైతులు ఇచ్చిన భూముల్లో లే అవుట్‌లు కూడా అభివృద్ధి చేయడం లేదు. లే అవుట్‌లు అభివృద్ధి చేయలేకపోతే రైతుల పరిస్థితి ఏంటీ?. అమరావతి కోసం అప్పు తెచ్చిన రూ.47 వేల కోట్లతో మెడికల్ కాలేజీలు, మచిలీపట్నం పోర్టు, హంద్రీనీవా కాలువ పూర్తి చేయొచ్చు. పాఠశాలలు దేవాలయాలు మాదిరిగా ఉండాలి. ఇప్పుడు ఎలా ఉన్నాయి?. ఛత్తీస్‌గఢ్ నయా రాయ్‌పూర్‌లో ఎవరుంటున్నారు?. చదరపు అడుగుకు రూ. 20 వేల ఖర్చు ఏంటీ? ఎక్కడైనా ఉందా?. ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు.. భయపెడుతున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మావిగన్ అనగానే చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారు. అమరావతికి, మావిగన్‌కు మధ్య తేడా ఏంటో వైఎస్ జగన్ పలుమార్లు చెప్పారు. దాని గురించే మరోసారి వైఎస్ జగన్ స్పష్టత ఇచ్చారు. చంద్రబాబు చెప్తున్న అమరావతి అసాధ్యమైనదని, దాంట్లో 10 శాతంతో మావిగన్ అవుతుందని చెప్పారు. మావిగన్ ఆలోచనతో చంద్రబాబుకు పడరానిచోట దెబ్బ పడుతోంది. మావిగన్ అనగానే.. గుంటూరు, విజయవాడ కూడా మావిగన్‌లో భాగమేనని చంద్రబాబు అంటున్నారు. అమరావతికోసం చంద్రబాబు పెట్టాలనుకుంటున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టే ప్రాంతంలో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయా?. కానీ మావిగన్‌లో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయి. ఇప్పటికే వెస్టర్న్ బైపాస్ వచ్చింది. సహజంగానే అమరావతి అభివృద్ధి చెందుతుందని సజ్జల వివరించారు. ప్రభుత్వ భూమి అయితే రాజధానికి బెటర్ అని వైఎస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. అందరికీ అందుబాటులో రాజధాని ఉంటుందని ఆరోజు అన్నారు. అమరావతిలో అవినీతి, దోపిడీ, ఆర్థిక భారం.. ఈ అంశాలన్నీ చెప్పారు. రాష్ట్రంలో ప్రజల డబ్బును వృథా చేయొద్దన్నందుకు వైఎస్ జగన్‌పై పడుతున్నారు. మాట మార్చింది వైఎస్ జగన్ కాదు.. కూటమి నాయకులే. మూడు రాజధానుల ప్రతిపాదనలో అమరావతికీ చోటు ఉంది. అమరావతి ప్రాధాన్యతను తగ్గించలేదు. లెజిస్లేచర్ క్యాపిటల్‌గా ఆ ప్రతిపాదనలో చోటు ఉంది. పైగా రైతులకు మేలు చేసింది వైఎస్ జగనే. అమరావతిలో వర్టికల్ డెవలప్‌మెంట్ చేస్తున్నారు. భూమి ఉన్నప్పుడు వర్టికల్ డెవలప్‌మెంట్ ఎందుకు చేస్తున్నారు?. రూపాయి అయ్యే చోట వంద రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు?. ఆ డిజైన్లకు ఎంత డబ్బు పెట్టినా అవుతుందా?. ఏ పనీ చేయకపోయినా రూ.47 వేల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.60 వేల కోట్ల పనులు అప్పగించేశారు. ఈ రూ.47 వేల కోట్లతో పోర్టులు, రాయలసీమ లిఫ్ట్, మెడికల్ కాలేజీలు, వెలిగొండ నిర్వాసితుల సమస్య, పోలవరం నిర్వాసితుల సమస్య, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఇవన్నీ కూడా పూర్తి చేయవచ్చని సజ్జల వివరణ ఇచ్చారు.

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం – తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు. వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్.కోట నియోజకవర్గం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ఎర్ర బస్సు రానిచోట, ఎయిర్‌పోర్టు ఎలా వస్తుందని జగన్ అన్నారని.. ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గతంలో వలసలు వెళ్లేవారని.. ఇప్పుడు ఉత్తరాంధ్రకే వివిధ ప్రాంతాలవారు వలసలు వచ్చే పరిస్థితి ఉందని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లలిత కుమారి, ఎమ్మెల్సీలు రఘురాజు, శ్రీనివాస్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, అధికారులు హాజరయ్యారు.

## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## పొగాకు కొనుగోళ్లలో సిండికేట్ నిర్ధారణ అయితే చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సూచనల మేరకు రైతులు పొగాకును ఆక్షన్‌కు తీసుకురావాలని... తద్వారా మంచి ధర లభిస్తుందని, రిజెక్షన్ రేటు తగ్గుతుందని మంత్రి తెలిపారు. టొబాకో బోర్డు, బ్యాంకర్లతో చర్చించి పొగాకును నిల్వ ఉంచాలనుకునే రైతులకు రుణాలు అందిస్తామన్నారు. రైతులకు న్యాయమైన ధర వచ్చేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పొగాకు రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆక్షన్‌లో పాల్గొనని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని బోర్డును ఆదేశించారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా పొగాకు ఆక్షన్ ప్లాట్‌ఫారమ్‌లను పరిశీలిస్తున్నారని.. సిండికేట్ నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డ్ ప్రతినిధులకు సూచిస్తున్నారని తెలిపారు. పొగాకు కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు సహించమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా ఎస్‌బీవీ స్వామి, టొబాకో బోర్డు ఛైర్మన్, ఈడీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ పాల్గొన్నారు.

## అమరావతిపై పూటకో మాట.. నిమిషానికొక విష ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి రాజధానిపై అవాకులు, చెవాకులు పేలడం పూర్తిగా హాస్యాస్పదం. మీరు చెప్పే మావిగన్‌లో గుంటూరు ఉంది. అమరావతి కూడా గుంటూరు పరిధిలోనే ఉందని మరిచారా?అమరావతిపై పూటకో మాట.. నిమిషానికొక విష ప్రచారం వైకాపాది. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. రాష్ట్రమంతా అమరావతితోనే. అమరావతి అజేయం.. అమరావతే శాశ్వతం' అని మంత్రి పార్థసారథి అన్నారు. మీ రాజధాని ఏదంటే కాలర్ ఎత్తుకొని చెప్పే విధంగా అమరావతిని సీఎం చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. రాజధానిపై జగన్ రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న మావిగన్.. నిన్న విజయవాడ.. రేపేమంటారో అని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రాజధానిపై ఎన్నిరకాలుగా ఆడుకుంటున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మతిస్థిమితం లేని వ్యక్తిగా రాజకీయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రం ఆత్మాభిమానంతో ఆడుకోకూడదని అన్నారు.

## భావ ప్రకటన స్వేచ్ఛ అంటే బూతుల ప్రచారమా?

**విజయవాడ,జూలై 03 :**సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు, వ్యక్తిగత దూషణలు, తప్పుడు ప్రచారాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. భావప్రకటన స్వేచ్ఛ అంటే బూతుల లైసెన్స్ కాదని హెచ్చరించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని కొందరు సోషల్ మీడియాలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌ను రాజకీయంగా బలహీనపరిస్తే కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయవచ్చన్న వ్యూహంతో వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. కేవలం వ్యూస్ పెంచుకోవడం, బ్లాక్‌మెయిలింగ్ కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరును ఉపయోగించడం సరికాదని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రశ్నించే హక్కుంది.. కానీ హద్దులు దాటే హక్కు లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా రుషికొండ ప్యాలెస్ అంశంపైనా మంత్రి స్పందించారు. రుషికొండ ప్యాలెస్‌ను పర్యాటకాభివృద్ధి, ప్రజల సందర్శన కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ను ఆహ్వానించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా పర్యాటక శాఖకు ఏటా సుమారు రూ.7 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇకపై పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

**ఇస్లామాబాద్,జూలై 03** పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు.

వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

PRGI NO: APTEL/26/A1204

కింగ్ డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

సంపాదకీయం

# పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తు చేస్టున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది. గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ త్వరలో కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉండడంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనూ మార్పులు ఉండవచ్చు. ముఖ్యంగా తెలంగాణలో ఉన్న ఇద్దరిలో మార్పు ఉంటుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్రమంత్రి పదవి దక్కనుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒక్కరు కేబినేట్‌లో ఉన్నారు. ఇప్పటికే ఏపీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, మరో అదనపు పదవిని టీడీపీకి కేటాయించే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో, కేంద్రంలో మరిన్ని అవకాశాలు దక్కేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఒకవేళ మూడో పదవి వస్తే, అది టీడీపీ ఖాతాలోకే వెళ్తుందా లేక జనసేనకు వెళుతుందా, లేక బిజెపికే వెళుతుండా అన్నది చూడాలి. పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రంతో సత్సంబంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. మరోవైపు, సామాజిక సమీకరణాలను బట్టి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మారవచ్చు. మహిళా కోటాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరును కూడా అధిష్టానం పరిశీలించే అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తారా లేదా అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. బిజెపికే ఇస్తే మహిళా ఎంపి పురంధేశ్వరికి ఛాన్స్ దక్కవచ్చని అనుకుంటున్నారు. ఒకవేళ ప్రాంతీయ సమతుల్యత పాటిస్తే, ఉత్తరాంధ్ర లేదా రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యత పెరిగే ఛాన్స్ ఉంది. మంత్రి పదవి దక్కితే ఏపీకి కేంద్ర నిధులు, ప్రాజెక్టుల విషయంలో మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని పార్టీ భావిస్తోంది. మొత్తంగా ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలు, మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల వ్యయహారంతో పాటు మంత్రివర్గ విస్తరణ అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రానున్న రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. బిజెపి వ్యూహం ఎలా ఉందన్నది కూడా తెలియనుంది.

# సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి

### ప్రజల నుండి సానుకూల స్పందన పెంచే విధంగా అధికారులు ప్రజలకు సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు జూలై 03 :-** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల కేంద్రంలో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం 4 వ పర్యటన లో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు పరిష్కరించడం పై అధికారులు, సిబ్బందికి ట్రైనింగ్



కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో అర్జీలు పరిష్కారం కావడంలేదని, అర్జిల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలలో అధిక శాతం భుమికి సంబంధించినవే ఉన్నాయని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు తుగ్గలి మండలంలో నిర్వహించిన 4 పీజిఆర్ఎస్ కార్యక్రమాల్లో మొత్తం 300 అర్జీలు రావడం జరిగిందని, అందులో 105 పరిష్కరించగలిగామని కలెక్టర్ తెలిపారు. రీ సర్వేలో ఎక్స్టెంట్ వేరియేషన్, 22ఎ సంబంధించిన అర్జీలు ఎక్కువగా రావడం జరుగుతోందని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పరిష్కరించడానికి సమయం పట్టే వాటిని మాత్రం ప్రయారిటీలో (ప్రాధాన్యత క్రమంలో) పెట్టుకుని, వాటిని కూడా ఒక నెల లేదా ఒకటిన్నర నెలలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

### డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి: బీఎల్‌ఓలకు ఆదేశం

**మదనపల్లె, జూలై 03 :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ పనులను మదనపల్లె సబ్ కలెక్టర్ శ్రీమతి చల్లా కళ్యాణి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు నెం. 101, 102లను మున్సిపల్ కమిషనర్ ప్రమీలతో కలిసి సందర్శించిన సబ్ కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) చేపడుతున్న ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం, సంబంధిత రికార్డులు, నమోదు పురోగతి, సాంకేతిక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ



సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రతి ఓటరు వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించి, పూర్తి ఖచ్చితత్వంతో డిజిటలైజేషన్ చేపట్టాలని బీఎల్‌ఓలకు సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ పురోగతిని ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. సాంకేతిక సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బీఎల్‌ఓలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తూ వారి సహకారంతో ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సంబంధిత ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు), మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

### "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా మహానందిలో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

### ప్రత్యేక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**మహానంది, జూలై 03 :** అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని కమ్మ సత్రం నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లతో కలిసి "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి



వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

1)మహానంది మండలం, బొల్లవరం గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటస్వామి బొమ్మవరం గ్రామ పొలిమేరలోని సర్వే నెంబర్ 44 లో 1.5 సెంట్ల భూమిలో టీజీపీ కాలువ పోయిందని అధికారులు చెప్పడం జరిగింది కానీ ఈ భూమిలో పిజిపి కాలువ పోలేదు సర్వే చేసి నా భూమి నాకు ఉండేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2) మహానంది మండలం, మహానంది గ్రామానికి చెందిన జి వెంకటరమణ మేము ముగ్గురం కుటుంబ సభ్యులము మా అమ్మ చనిపోయింది. మా నాన్న మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు మాకు ఎవరూ దిక్కులేరు. ఉండటానికి ఇల్లు కూడా లేదు దయచేసి మాకు ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3) మహానంది మండలం, యు.బొల్లవరం గ్రామానికి చెందిన కే.మోహన్ సర్వే నంబర్ 232లో 95 సెంట్ల భూమి నా పేరు మీద ఉంది. ఈ భూమి రీ -సర్వే చేసిన తర్వాత 29 సెంట్లు ఇతరుల పేరు మీద ఎక్కించడం జరిగింది. రెవెన్యూ అధికారులు ఈ సమస్యను గుర్తించి నా భూమి నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆర్డీవో విశ్వనాథ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం- భారీ వర్షంలోనూ భక్తుల సందడి- యాత్రికులకు మోదీ లేఖ



**అమర్‌నాథ్ :** హర్ హర్ మహాదేవ్ నామస్మరణ మధ్య అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,880మీటర్ల ఎత్తులో కొలువైన పవిత్ర మంచులింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికుల తొలి బృందం బాల్టాల్, నున్‌వాన్ బేస్ క్యాంపుల నుంచి బయలుదేరింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు ఎంతో ఉత్సాహంగా తమ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. గురువారం 4,809మంది యాత్రికులతో కూడిన మొదటి బృందాన్ని జమ్ములోని భగవతినగర్ బేస్ క్యాంప్ వద్ద లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నానికి కశ్మీర్ లోయకు చేరుకున్న ఈ బృందానికి స్థానికులు, అధికారులు స్వాగతం పలికారు. వారు నేరుగా గుహ వద్దకు చేరుకుని సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకుంటారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుమరోవైపు, యాత్ర సాఫీగా సాగేందుకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వేలాది మంది పోలీసులు, సీఆర్పీఎఫ్, ఇతర పారామిలటరీ బలగాలను మోహరించారు. అలాగే గగనతల నిఘాను కూడా ఏర్పాటు చేశారు. 57రోజులపాటు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర, ఆగస్టు 28న ముగియనుంది. ఇదిలా ఉండగా, యాత్ర ప్రారంభమైన తొలిరోజే భారీ వర్షం కురుస్తోంది. వర్షం నీటికి కొండ మార్గాలు జారుడుగా మారడంతో పైకి వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ, భక్తుల ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్క చేయకుండా మంచు లింగ దర్శనం కోసం ముందుకుసాగుతున్నారు. అయితే, భక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రతా బలగాలు, సహాయక బృందాలు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాయి. అమర్‌నాథ్ యాత్ర మరపురాని గొప్ప అనుభవం : మోదీఅమర్‌న-ాథ్ యాత్ర ప్రారంభమవుతున్న సందర్భంగా భక్తులకు ప్రధాని మోదీ లేఖ రాశారు. యాత్రను చేపట్టనున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ యాత్రను గొప్ప భాగ్యంగా అభివర్ణించారు. భక్తులు పరిపూర్ణనమైన భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణ, జాతీయ భద్రతా భావంతో ఈ యాత్రను చేపట్టాలని కోరారు. 'అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడమనేది ఒక గొప్ప భాగ్యం. ప్రతి ఏడాది బాబా బర్ఫానీని ప్రత్యక్షంగా దర్శించుకునే ఈ చక్కని అవకాశం, లక్షలాది శివభక్తులకు మరపురాని అనుభవం. బాబా అమర్?నాథ్ ఆశీస్సులు కోరుతూ చేసే ఈ యాత్ర, దేశ ఆధాత్మిక యాత్రల సంప్ర దాయంలో ఒక శాశ్వత అధ్యాయం. సనాతన సంస్కృతిని అనుసరించి యాత్రలో పాల్గొన డానికి ఏటా లక్షల్లో భక్తులు జమ్ముకశ్మీ ర్‌వస్తుంటారు. విభిన్న సంప్రదాయాలు పాటించే ప్రజలు, ఆ మహాదేవుని ఆశీస్సులు పొందాలని కోరుకుంటూ ఈ యాత్రను పూర్తి చేస్తారు."- నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రిఈ సందర్భంగా యాత్రికులు ప్రభుత్వ సూచనలు పాటించాలని ప్రధాని మోదీ కోరారు. పరిశుభ్రతా, ట్రాఫిక్? నియమాలను, భద్రతా సూచనలను పాటించాలని తెలిపారు. అలాగే, 'ఓకల్ ఫర్ లోకల్' స్ఫూర్తితో, తమ ప్రయాణ ఖర్చుల్లో కనీసం 10 శాతం స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని సూచించారు. దానివల్ల జమ్ముకశ్మీర్‌లోని కుటుంబాలకు జీవనోపాధికి ఊపునిస్తుందని పేర్కొన్నారు. మరోవైపు, యాత్రకు సహకరించిన భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు, ఐటీబీపీ, బీఎస్?ఎఫ్?, ఎన్?డీఆర్?ఎఫ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులకు మోదీ అభినందించారు. ఇక, తన సందేశాన్ని ముగిస్తూ, 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తితో, ఏడాది పొడవునా మన కర్తవ్యాలను నిజాయతీగా నిర్వర్తిస్తూ 'వికసిత్ భారత్' నిర్మాణానికి తోడ్పాటును అందిద్దామని ఆయన పేర్కొన్నారు. ముందస్తుగా ఏ యాత్రికుడినీ అనుమతించబోము! ఇదిలా ఉండగా, అమర్‌నాథ్ యాత్రలో తమకు కేటాయించిన తేదీకి ముందు ఏ యాత్రికుడినీ అనుమతించబోమని జమ్ముకశ్మీర్? యంత్రాంగం శుక్రవారం స్పష్టం చేసింది. ప్రజలు కేవలం తమకు నిర్దేశించిన తేదీన మాత్రమే ప్రయాణించాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు, 3,800 మందికి పైగా యాత్రికులతో కూడిన రెండో బృందం శుక్రవారం జమ్ము బేస్ క్యాంపు నుంచి బయలుదేరిందని అధికారులు తెలిపారు.

# ప్రజాసేవా విభాగాన్ని ప్రారంభించిన కర్ణాటక



**కర్ణాటక :** పాలనకు, పౌర సేవలకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా సమస్యల్ని త్వరగా పరిష్కరించేందుకు 'ప్రజా సేవ విభాగాన్ని' ప్రారంభించింది. ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఈ విభాగం కృషి చేస్తుంది. ఈ విభాగానికి ఒక మంత్రి నాయకత్వం వహిస్తారని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బంది సహకారం అందిస్తారని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు వేగంగా స్పందించి, సమస్యల్ని పరిష్కరిస్తారన్నారు. 'ప్రజా సేవా విభాగం'తోపాటు 'ప్రజా సేవ అభియాన (పీఎస్ఏ)' అనే మరో కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు సీఎం చెప్పారు. దీనిద్వారా మంత్రులు ప్రతి నెలా జిల్లాలకు వెళ్లి, స్థానిక ప్రజలతో మాట్లాడతారని, అక్కడి సమస్యలు విని పరిష్కరిస్తారని సీఎం డీకే శివకుమార్ తెలిపారు. క్యాబినెట్ సమావేశం అనంతరం సీఎం ఈ విషయాల్ని వెల్లడించారు. ప్రజల విజ్ఞాపనల్ని పరిష్కరించేందుకే ఈ విభాగాల్ని ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా ఈ విభాగంలో ఫిర్యాదు చేస్తే, సంబంధింత విభాగానికి వాటిని బదిలీ చేస్తామని, అక్కడి అధికారులు వాటిని పరిష్కరిస్తారని సీఎం వివరించారు. ఈ విభాగానికి ఒక ఐఏఎస్ అధికారి సెక్రెటరీగా ఉంటారని, ఇతర అధికారులను కూడా నియమించి ప్రజల ఫిర్యాదులపై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ప్రజల ఫిర్యాదుల్ని అవసరమైతే అధికారులతోపాటు సంబంధిత మంత్రులు, జిల్లా ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పరిశీలిస్తారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారం కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేస్తారు. ఇక..ఒకవేళ ఆ రోజు ప్రభుత్వ సెలవు దినం అయితే.. ముందు రోజే మంత్రులు పర్యటిస్తాం. స్థానికంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కరి స్తారు. ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు చేర్చేందుకే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని డీకే శివకుమార్ వివరించారు.

# అయోధ్యలో విరాళాల చోరీ దురదృష్టకరం:



**న్యూఢిల్లీ:** అయోధ్యలోని రామాలయంలో విరాళాలను చోరీ చేసిన ఘటనపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోస్‌బలే స్పందించారు. ఆ ఘటన దురదృష్టకరమైందన్నారు. హిందూ వర్గ ప్రజలు సంయనంతో ఉండాలని, క్లిష్ట పరిస్థితుల్లో ఓపికతో ఉండాలని కోరారు. రామ్‌లల్లా గుడిలోని హుండీ బాక్సుల నుంచి చోరీ జరగడం దురదృష్టకరమని, ఆ ఘటన రాముడి భక్తులను, యావత్ సమాజ మనోభావాలను, భక్తిని గాయపరిచాయన్నారు. ఆ ఘటన తీవ్రంగా బాధపెట్టినట్లు ఆయన చెప్పారు. దర్యాప్తులో దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని హోస్‌బలే కోరారు. ఈ ఘటన ఆధారంగా హిందూ వ్యతిరేక శక్తులు.. హిందూ ధర్మాన్ని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ కుట్రలను చేధించేందుకు సమాజం ఓపికతో ఉండాలని అన్నారు.

# హనీమూన్ హత్యకేసు- సోనమ్ బెయిల్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ




మేఘాలయ హనీమూన్ హత్య కేసులో నిందితురాలు సోనమ్ రఘువంశీకి హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సోనమ్ ఇప్పటికే విడుదల కావడం సహా కోర్టు విధించిన షరతులను పాటిస్తున్నందున బెయిల్ రద్దు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. విచారణ సందర్భంగా మేఘాలయ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక కామెంట్స్ చేశారు. సోనమ్‌పై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవి అని, సాంకేతిక కారణాలతో ఆమెకు బెయిల్ ఇవ్వడం సరికాదన్నారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇక, 'విగ్గు పెట్టుకున్నాడనే కారణంతో ఇటీవల ఓ యువతి కాబోయే భర్తను చంపేసింది' అని సియా కేతన్? కేసు గురించి మెహతా ఈ సందర్భంగా ప్రస్తావించారు. పై కేసు తర్వాత ఇలాంటి ఘటనలు పెరిగాయని చెప్పారు. తొలుత తాము బెయిల్ రద్దుకే మొగ్గుచూపామని, కానీ ఆమె ఇప్పటికే విడుదలైనందున కఠినంగా ఉండాలనుకోవడం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, ఈ ఏప్రిల్‌లో షిల్లాంగ్ న్యాయస్థానం సోనమ్‌కు బెయిల్ మంజూరు చేసింది. సెక్షన్ల విషయంలో పోలీసులు చేసిన తప్పిదం వల్లే ఆమెకు బెయిల్ వచ్చిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. మరోవైపు, సాంకేతిక లోపం వల్లే ఆ సమస్య తలెత్తినట్లు పోలీసులు పేర్కొన్నారు. అరెస్ట్? మెమోలోనే కాకుండా, కేసుకు సంబంధించిన అన్ని పత్రాల్లో తప్పిదం జరిగిందని మేఘాలయా కోర్టు అప్పట్లో గుర్తించింది. మరోవైపు, సాంకేతిక తప్పిదమనే పోలీసుల వాదనలను తిరస్కరించిన షిల్లాంగ్ కోర్టు, సోనమ్ అరెస్టుకి సరైన కారణాలు లేవని పేర్కొంది. గతంలో ఏం జరిగింది? ఇక, హత్య విషయా నికొస్తే, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. గతేడాది మే 11న రాజా రఘువంశీకి, సోనమ్‌తో వివాహం జరిగింది. అనంతరం, ఈ జంట అదే నెల 20న హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లారు. అనంతరం వీరు కనిపించడం లేదని తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే రాజా రఘువంశీ మృతదేహాన్ని సుమారు 11 రోజుల తర్వాత, సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులకు అనుమానం కలిగి అది హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా, జూన్ 7న ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో ప్రత్యక్షమైంది. దీంతో పోలీసులు ఆమెను విచారించగా, ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధరణ జరిగింది. దీంతో పోలీసులు ఆమెతో సహా, ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహాను అరెస్టు చేశారు. వీరితోపాటు మరో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సోనమ్ సహా పలువురికి బెయిల్ లభిమతి పొందాలని తెలిపింది. ఈ కేసుచేయడానికి సోనమ్ ఆదేశించింది. అయితే, ఈ ఘటన అనంతరం సోనమ్‌తో తాము బంధాన్ని తెంచేసుకుంటున్నట్లు నిందితురాలి కుటుంబం పేర్కొంది. మృతుడు రాజ్ కుటుంబానికి అండగా నిలుస్తామని సోనమ్ సోదరుడు తెలిపారు. అంతేకాదు, తాను సోనమ్?కు ఎటువంటి వ్యక్తిగత సహాయం చేయనని స్పష్టం చేశారు.

# అయోధ్య రామాలయ విరాళాల చోరీ కేసు- ట్రస్ట్ ఖాతాల నిర్వహణపై సిట్ 'రీ-ఆడిట్'



**అయోధ్య:** రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను వేగవంతం చేసింది. చోరీ చేసిన సొమ్ము ఎంత అనేది తేల్చేందుకు సిట్ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఐదేళ్లుగా ట్రస్ట్ నిర్వహించిన ఆర్థిక లావాదేవీలన్నింటిపై సమగ్రమైన 'రీ-ఆడిట్' చేపట్టాలని నిర్ణయించింది. ప్రాథమిక విచారణలో భారీ ఎత్తున అవకతవకలు జరిగినట్లు తేలడంతో లోతైన దర్యాప్తునకు అధికారులు సిద్ధమయ్యారు. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం, ట్రస్ట్ ఖాతాల్లో నమోదైన ఆదాయం, ఖర్చులతో పాటు ఆలయ నిర్మాణానికి వెచ్చించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించనున్నారు. అంతేకాకుండా భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువుల లెక్కలను కూడా మరోసారి లెక్కించనున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అవినాశ్ శుక్లాను అయోధ్య పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అతడు కీలక బాధ్యతలు నిర్వహించగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కోర్టు అవినాశ్?ను 24 గంటల పాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. ఇప్పటివరకు అత్యధిక మొత్తంలో నగదు అవినాశ్ శుక్లా వద్ద నుంచే స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఎవరి దగ్గర ఎంత? దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అవినాశ్ శుక్లా వద్ద నుంచి రూ.20.39 లక్షలు, కరుణేష్ పాండే వద్ద నుంచి రూ.18.07 లక్షలు, అనుకల్ప్ మిశ్రా వద్ద నుంచి రూ.16.82 లక్షలు, లవకుశ్ మిశ్రా వద్ద నుంచి రూ.14.25 లక్షలు, రామశంకర్ మిశ్రా వద్ద నుంచి రూ.7.32 లక్షలు, రామశంకర్ యాదవ్ అలియాస్ తిన్ను వద్ద నుంచి రూ.1 లక్షను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 11 గ్రాముల బంగారం, 375 గ్రాముల వెండి, 1,121 అమెరికన్ డాలర్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా, అవినాశ్ శుక్లా దశాబ్దకాలంగా నివసిస్తున్న అయోధ్యలోని ఓ యోగా కేంద్రంలో సోదాలు నిర్వహించిన అధికారులు 'రామరాజ్య కోష్' అని రాసి, పేటీఎం క్యూ ఆర్ కోడ్ అమర్చిన విరాళాల పెట్టెను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ విరాళాల పెట్టె వినియోగం ఎలా జరిగిందనే అంశంపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. జులై 6న రాజీనామాలపై ట్రస్ట్ సమావేశంఈ కేసులో భాగంగా ఇప్పటివరకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా, ఆలయ నిర్మాణం, ఎస్ఐటీ అనంతరం చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనా మాలు సమర్పించారు. వారి రాజీనామాలపై జులై 6న జరగనున్న ట్రస్ట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మోసల్లా మసీదుకు అయతుల్లా ఖమేనీ శవపేటిక తరలింపు



**టెహ్రాన్:** ఇరాన్ సుప్రీంనేత అయతుల్లా అలీ ఖమేనీ. అమెరికా దాడిలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన పార్థివదేహానికి అధికారిక అంత్యక్రియల ప్రక్రియ ఈ శుక్రవారం ప్రారంభంకానున్నది. ఈ నేపథ్యంలో ఖమేనీ పార్థివదేహం ఉన్న శవపేటికను .. ఆయన మరణించిన ప్రదేశానికి తీసుకెళ్లినట్లు ఇరానీ మీడియా పేర్కొన్నది. ఆ తర్వాత నగరంలోని మోసల్లా మసీదుకు తరలించారు. ఇక జూలై 4,5వ తేదీల్లో రాజధాని టెహ్రాన్‌లో అయతుల్లా ఖమేనీకి చివరి నివాళి అర్పించనున్నారు. సుమారు రెండు కోట్ల మంది ప్రజలు తుది వీడ్కోలు పలికే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయతుల్లా ఖమేనీ సమాధి నేపథ్యంలో వారం రోజుల పాటు అంత్యక్రియల ప్రక్రియను నిర్వహించనున్నారు. దీని కోసం ఇస్లామిక్ మత పెద్దలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే వారం ఖామ్, మాషాద్ నగరాల్లో భారీ ఎత్తున ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కూడా ప్లాన్ చేశారు. అయతుల్లా ఖమేనీ శవపేటికను ప్రస్తుతం టెహ్రాన్‌లో ఉన్న గ్రాండ్ మోసల్లా మసీదులో ఉంచారు. శుక్రవారం ఇక్కడే ప్రార్థనలు నిర్వహించనున్నారు. అయితే శనివారం జరిగే ప్రార్థనల్లో పాల్గొనేందుకు విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిసింది. గ్రాండ్ మోసల్లా మసీదుకు తీసుకెళుతున్న శవపేటికపై ఇరాన్ జాతీయ త్రివర్ణ జెండాను కప్పారు. ప్రస్తుతం ఇరాన్‌లో తీవ్రమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. ఎండలు దంచికొడుతున్నాయి.

# పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు.. 40 మంది ప్రయాణికుల మృతి

**ఇస్లామాబాద్, జులై 02:** పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో ఈ రోజు (శుక్రవారం) తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. అయితే దారి మధ్యలో ఇంకో బస్సు సాంకేతిక లోపంతో ఎక్కించారని తెలిపారు. ఇలా చేయడం వల్ల బస్సు పూర్తిగా ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# టోల్ బూత్‌ను ఢీకొట్టి పేలిన ఎల్పీజీ ట్యాంకర్.. భారీగా మంటలు, ఐదుగురు మృతి

**లక్నో:** ఒక ఎల్పీజీ ట్యాంకర్ టోల్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లోని గ్యాస్ లీకైంది. ఆ వెంటనే భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు. (శ్రా+ ఝఅనెవతీ జుఇజూశ్రీశీనవం) ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 26న ఉదయం 6:40 గంటల సమయంలో సిరోహి టోల్ ప్లాజా వైపు రెండు ఎల్పీజీ ట్యాంకర్లు వచ్చాయి. వాటిలో ఒకటి అదుపుతప్పింది. డివైడర్‌ను ఢీకొట్టి టోల్ బూత్‌లోకి దూసుకెళ్లింది. కాగా, కాన్పూర్ నుంచి ప్రతాప్‌గఢ్‌కు వెళ్తున్న ఈ



ఎల్పీజీ ట్యాంకర్ నుంచి భారీగా గ్యాస్ లీక్ అయ్యింది. అనంతరం కొన్ని నిమిషాల్లోనే భారీ పేలుడు సంభవించింది. సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు ఈ మంటలు కనిపించాయి. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే జిల్లాలోని అన్ని అగ్నిమాపక వాహనాలు, సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పలు గంటలు శ్రమించి మంటలను అదుపుచేశారు. మరోవైపు ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ 40 ఏళ్ల ధర్మేంద్ర దూబే, టోల్ ప్లాజా ఉద్యోగి అలోక్ సింగ్ అక్కడికక్కడే మరణించారు. టోల్ ప్లాజాకు చెందిన మరి కొందరు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అనిల్ కుమార్ చికిత్స పొందుతూ జూలై 1న మరణించాడు. సహోద్యోగులైన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీకి చెందిన హీరామణి సింగ్, మధ్యప్రదేశ్‌కు చెందిన కృష్ణ పాల్ మౌర్య మరునాడు చనిపోయారు. అయితే ఆ టోల్ ప్లాజా సమీపంలో పార్క్ చేసిన 16 బైకులు, రెండు కార్లు కూడా మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదం తర్వాత ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు కొంతసేపు వాహనాలను టోల్ ప్లాజా గుండా ఉచితంగా వెళ్లేందుకు అనుమతించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కోసం ఒక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన గ్యాస్ ట్యాంకర్ పేలుడు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఏపీ అభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు అవసరం



**విజయనగరం, జులై 3:** ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది.(శు క్రవారం) జిల్లాలోని శృంగవరపుకోట మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్ములమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం - తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు.వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్.కోట నియోజకవర్గం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ఎర్ర బస్సు రానిచోట, ఎయిర్‌పోర్టు ఎలా వస్తుందని జగన్ అన్నారని.. ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గతంలో వలసలు వెళ్లేవారని.. ఇప్పుడు ఉత్తరాంధ్రకే వివిధ ప్రాంతాలవారు వలసలు వచ్చే పరిస్థితి ఉందని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లలిత కుమారి, ఎమ్మెల్సీలు రఘురాజు, శ్రీనివాస్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, అధికారులు హాజరయ్యారు.

# ఏపీలో వైమానిక రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ప్రతి 150 కిలోమీటర్ల పరిధిలో ఒక విమానాశ్రయం!


**అమరావతి:** రాష్ట్రంలో రాబోయే 20 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానయాన రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర రహదారులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి తెలిపారు. ప్రతి 150 కిలోమీటర్ల పరిధిలో ఒక విమానాశ్రయం అందుబాటులో ఉండేలా దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహ న్‌నాయుడిని దిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర విమానయాన అభివృద్ధి ప్రణాళిక, భవిష్యత్ రూట్‌మ్యాప్, పెండింగ్‌లో ఉన్న అనుమతులపై విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా అనుమతులను త్వరితగతిన మం జూరు చేయాలని కోరారు. కొత్త విమా నాశ్రయాల ద్వారా ప్రాంతీయ సమతుల్య అభి వృద్ధితో పాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊతం




లభిస్తుందని వివరించారు. సర్వీసుల విస్తరణ: ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల నుంచి ప్రాంతీయ, అంతర్రాష్ట్ర విమాన సర్వీసులను మరింత విస్తరించాల్సిన అవసరం పై కూడా సమావేశంలో చర్చించారు. ప్రధాన నగరాలు, పారిశ్రామిక కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలను దేశంలోని ఇతర నగరాలతో మరింత సమర్థవంతంగా అనుసంధానిం చేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. విమానయాన రంగానికి అవసరమైన నైపుణ్య మానవ వనరులను తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌టీఓ) క్లస్టర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతిపాదించారు. పైలట్ శిక్షణ, విమాన సాంకేతిక విద్య, అనుబంధ సేవల అభివృద్ధికి రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి వివరించారు.పుట్టపర్తిలో ప్రత్యేక ఎయిర్‌స్ట్రిప్: పుట్టపర్తి సమీపంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) ఫ్లైట్ టెస్టింగ్ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎయిర్‌స్ట్రిప్ ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదిం చారు. ఈ ఎయిర్‌స్ట్రిప్ నిర్వహణకు అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులు త్వరగా జారీ చేయాలని కోరారు. ఇది దేశ రక్షణ, విమాన సాంకేతిక పరిశోధనలకు ఉపయోగపడటంతో పాటు రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నదులు, జలాశయాల్లో ప్రతిపాదించిన 10 ప్రాంతాల్లో వాటర్ ఏరోడ్రోమ్‌ల అభివృద్ధికి కేంద్ర సహకారం కోరారు. ఈ ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించడం ద్వారా పర్యాటక రంగానికి కొత్త ఊపు వస్తుందని, దూర ప్రాంతాలకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించవచ్చని వివరించారు. కేంద్ర సహకారం: ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో రాష్ట్రవ్యాప్తంగా హెలిపోర్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అత్యవసర వైద్య సేవలు, విపత్తు నిర్వహణ, పర్యాటకం, పారిశ్రామిక అవసరాల దృష్ట్యా హెలిపోర్టుల విస్తరణ కీలకమని తెలిపారు. జాయింట్ వెంచర్లతో పాటు ప్రాంతీయ అనుసంధాన పథకం (ఆర్‌సీఎస్) కింద స్థానిక విమానాశ్రయాల అభివృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై కూడా సమావేశంలో సదుపాయాల కల్పనపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని విమానయాన రంగంలో దేశంలోనే కీలక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను మంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలను కేంద్ర పౌర విమానయాన శాఖ సానుకూలంగా పరిశీలిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి బీసీ జనార్దనరెడ్డి తెలిపారు. రాష్ట్ర విమానయాన రంగ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు.

# అన్నీ మంచి రోజులే స్టీల్‌ప్లాంట్‌తో సీమ చరిత్రలో నవశకం

**రాయలసీమ:** రాయలసీమ అంటే కరవు నేల కాదని, జలకళ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాయ లసీమ అంటే పచ్చదనం, పరిశ్రమలని చెప్పా రు. స్టీల్‌ప్లాంట్‌తో సీమ చరిత్రలో నవశకం మొ దలైందన్నారు. ఈ ప్రాంత బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతామని పేర్కొన్నారు. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తు న్నామని వివరించారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మల మడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముదు చంద్రబాబు రూ.16,350 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ఉక్కు కర్మాగార పనులను ప్రారంభించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారిందని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ



స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించుకున్నామని వివరించారు. రాళ్ల సీమ కాదు, రతనాల సీమ అని చేసి చూపిస్తున్నామని రాబోయే రోజుల్లో రాయలసీమకు అన్నీ మంచి రోజులే అని చంద్రబాబు స్పష్టం చేశారు.“రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైంది. రాయలసీమ అంటే హార్టికల్చర్ హబ్‌గా మారిపోయింది. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబర్‌లో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా? చిన్న భవనమైనా కట్టారా?రాయలసీమలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం. 1100 ఎకరాలు భూమి ఇచ్చాం. రూ.16,350 కోట్లతో ఫేజ్-1, 2 ఉక్కు కర్మాగారానికి నాంది పలికాం. మొదటి దశ రూ.4,500 కోట్లు, రెండో దశ రూ.11,850 కోట్లు. సోలార్ ఎనర్జీకి రూ.20,350 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతుంది.ఇంకా పెద్దఎత్తున పెట్టుబడులకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు.” - చంద్రబాబు, ముఖ్యమంత్రి‘జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ప్లాంట్‌తో ఏపీ ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు, రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోంది. ఉక్కు రాయలసీమగా మారబోతోంది. నాలుగు దశాబ్దాల క్రితం మొదలైన విశాఖ ఉక్కు రాష్ట్రానికి తలమానికంగా ఉంది. సంక్షోభ సమయంలో ప్రధానితో మాట్లాడి రూ.11.440 కోట్లు ఆర్థికసాయం తెచ్చాం. లాభాల బాటలో విశాఖ ఉక్కు ముందుకెళ్లే పరిస్థితి తీసుకొచ్చామని’ చంద్రబాబు పేర్కొన్నారు.

# సాయికృష్ణ కేసు.. కోర్టుకు కీలక విషయాలు తెలిపిన సిట్

**విజయవాడ, జులై 3:** రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాయికృష్ణ కేసులో సీఐ నాగరాజు కస్టడీ కోరుతూ దాఖలు చేసిన మెమోలో కోర్టుకు సిట్ ముఖ్య విషయాలు తెలియజేసింది. కేసులో కీలకమైన సీసీటీవీ ఫుటేజ్ స్టేషన్‌లో లేదని.. అవి ధ్వంసమయ్యే అవకాశం ఉన్నట్టు ఫోరెన్సిక్ ల్యాబ్ గుర్తించిందని సిట్ వెల్లడించింది. స్టేషన్‌లో



అనుమానాస్పద మరకలు గుర్తించినట్లు తెలిపింది. అనుమానాస్పద మరకలు ఉన్న లాఠీ, ఎముకలు, కాలిపోయిన బూడిద, పాక్షికంగా కాలిన ఇనుప హ్యాండ్ గొలుసును స్టేషన్ టెర్రస్ నుంచి సీజ్ చేసినట్లు పేర్కొంది.సాయికృష్ణ కస్టడీలో తీవ్ర గాయాలతో మృతి చెందాడని కొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా గుర్తించామని సిట్ తెలిపింది. మృతదేహాన్ని ఏం విషయాన్ని కస్టడీకి అనుమతిస్తే సీఐ నాగరాజును తీసుకువెళ్లి గుర్తిస్తామని మెమోలో సిట్ పేర్కొంది.

## విధి నిర్వహణలో మానవత్వం.. భుజాన మోసి బాలిక ప్రాణం కాపాడిన వార్డెన్


**పార్వతీపురంమన్యం జిల్లా, జులై 3:** పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ హేమ.. ఓ విద్యార్థిని పట్ల మానవత్వం చూపారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాలికను భుజంపై ఎత్తుకుని సుమారు 6 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి ఆస్పత్రిలో చేర్పించారు. సకాలంలో వైద్యం అందేలా చేసి విద్యార్థిని ప్రాణాన్ని కాపాడారు. ఈ విషయమై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పందిస్తూ.. వార్డెన్ హేమను అభినందించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆమెపై ప్రశంసలు కురిపించారు. సేవాభావంతో పనిచేసే మీలాంటి అధికారులు.. ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని కొనియాడారు.



‘మానవత్వం, సేవాభావం, విధి పట్ల నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ హేమకు హృదయపూర్వక అభినందనలు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న విద్యార్థినిని తన భుజాలపై మోస్తూ కొండలు, గుట్టల మీదుగా సుమారు 6 కిలోమీటర్లు నడిచి సకాలంలో వైద్యం అందేలా చేసి ఆ బాలిక ప్రాణాన్ని కాపాడిన మీ సేవాస్ఫూర్తి, మానవత్వం, నిబద్ధత నిజంగా అభినందనీయం.

# రుషికొండ భవనాలపై ఏపీటీడీసీ కీలక నిర్ణయం


**అమరావతి, జులై 3:** రుషికొండ భవనాల విషయంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీటీడీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. హిల్‌టాప్‌లోని భవనాల నిర్వహణ, ఆపరేషన్, మార్కెటింగ్ కోసం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటెస్ట్ ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. లీజ్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ మోడల్‌లో రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించనుంది. ఎంపికైన ప్రైవేట్ సంస్థ.. ఐదు భవనాల సముదాయాన్ని నిర్వహిoచనుంది. మొత్తం 9.8 ఎకరాల హిల్‌టాప్ ప్రాజెక్టును రాడీవీ మోడల్‌లో ప్రభుత్వం వినియోగించ నుంది. రుషికొండ దిగువ



ప్రాంతంలో ఉన్న మరో 9 ఎకరాల భూమి అభివృద్ధికి కూడా అవకాశం కల్పించనుంది. హోటళ్లు, రిసార్టులు, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఏపీటీడీసీ తెలిపింది. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యూయింగ్ ఏరియాలు, ఓపెన్ స్పేస్‌లు తప్పనిసరిగా ఉండేలా నిబంధనలు విధించింది. ప్రస్తుత భవనాలతో పాటు అదనపు అభివృద్ధికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. రెండు ఖాళీ స్థలాల్లో మొత్తం 2,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధికి అవకాశం ఉండగా, అదనంగా సుమారు 4,800 చదరపు మీటర్ల వరకు జీ౦1 నిర్మాణాలకు అనుమతి ఇవ్వనుంది.సీఆర్‌జెడ్ నిబంధనలు, చట్టబద్ధ అనుమతుల ప్రకారమే అన్ని నిర్మాణాలు చేపట్టాలని ఏపీటీడీసీ స్పష్టం చేసింది. పెట్టుబడిదారుల ఆసక్తి, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యాసాధ్యాలను జూ× ద్వారా అంచనా వేసి... అనంతరం ఆర్‌ఎఫ్‌పీ (=ఫ్రీ) దశలో తుది ఎంపిక ప్రక్రియ జరగనుంది. హోటల్ చైన్లు, రిసార్ట్ డెవలపర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది. హాస్పిటాలిటీ రంగంలో అనుభవం ఉన్న సంస్థలకే అర్హత కల్పించనున్నట్లు తెలిపింది. మార్చి 31, 2025 నాటికి పాజిటివ్ నెట్‌వర్త్ తప్పనిసరి అని పేర్కొంది. జూ× దాఖలుకు చివరి తేదీ జులై 10 సాయంత్రం 5 గంటలుగా నిర్ణయించారు. తుది లీజ్ నిబంధనలు, ఆదాయ భాగస్వామ్యం తదితర అంశాలను =ఫ్రీ దశలో ఖరారు చేయనున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది.

# పల్లె రోడ్లకు మహర్దశ - పీఎంజీఎస్‌వై-4 కింద రూ.422 కోట్లు మంజూరు

**అమరావతి:** రాష్ట్రంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. అనుసంధాన రహదారుల అభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.422 కోట్లు మం జూరు చేసింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాలుగో దశ () కింద 18 జిల్లాల్లో, 347 కిలోమీటర్ల మేర 146 రహదారుల్ని అభివృద్ధి చేయనున్నారు. తద్వారా 158 గ్రామాలకు రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది.ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన మొదటి మూడు దశల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ రహదారులను అభివృద్ధి చేశాయి. ప్రత్యేకించి పొడైన మట్టి దారులను తారు రోడ్లుగా తీర్చిదిద్దాయి. నాలుగో విడతలో ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్లను సమీప ప్రధాన తారు రోడ్లకు అనుసంధానించేలా అభివృద్ధి చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దిల్లీలో ఇటీవల నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రతిపాదనలను పరిశీలించి 146 రోడ్లతో పాటు 19 వంతెనల అభివృద్ధికి 422 కోట్లు మంజూరు చేసింది. మొత్తం వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం



నిధులను సమకూర్చనున్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆయా పనులకు త్వరలో టెండర్లు పిలవనుంది.రోడ్ల ఎంపిక ఇలా:మైదాన ప్రాంతాల్లో 500కు పైగా జనాభా గల గ్రామాల్లో 500 మీటర్ల కంటే పొడవైన రోడ్లను గుర్తించారు. వీటిని తారు రోడ్లుగా అభివృద్ధి చేసి సమీప ప్రధాన తారు రోడ్లకు అనుసంధానిస్తారుగిరిజన ప్రాంతాల్లో 250 మందికిపైగా జనాభా కలిగిన గ్రామాల్లో 500 మీటర్ల కంటే పొడవైన రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి చేసి సమీప ప్రధాన రోడ్లకు అనుసంధానిస్తారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 100 మందికి పైగా జనాభా కలిగి 500 మీటర్ల కంటే పొడవైన రోడ్లను గుర్తించారు. వీటిని తారు రోడ్లుగా అభివృద్ధి చేస్తారు.పీఎంజీఎస్‌వై-4 కింద వివిధ జిల్లాల వివరాలు: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (గ్రావీ+ర్-4) ఫేజ్ కింద రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గ్రామీణ రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా అత్యధికంగా అల్లూరి జిల్లాలో 123.41 కిలోమీటర్ల పొడవైన 62 రహదారులను నిర్మించనున్నారు. అనంతపురం జిల్లాలో 11 రహదారులు (28.78 కి.మీ.), పోలవరంలో 11 రహదారులు (50.95 కి.మీ.), పార్వతీపురం మన్యం జిల్లాలో 10 రహదారులు (46.31 కి.మీ.) అభివృద్ధికి నోచుకోనున్నాయి. అలాగే వైఎస్సార్ కడపలో 10 రోడ్లు (12.67 కి.మీ.), శ్రీకాకుళంలో 8 రోడ్లు (15.83 కి.మీ.) మంజూరయ్యాయి. అత్యల్పంగా విజయనగరంలో 6, శ్రీసత్యసాయి, ప్రకాశం జిల్లాల్లో ఐదేసి చొప్పున రహదారులను ఈ విడతలో ఆధునీకరించనున్నారు. నిర్మాణంతో పల్లెలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయి.

# 10 లక్షలు వైట్ ఇస్తే.. 40 లక్షలు బ్లాక్ మనీ.

**సత్తుపల్లిటౌన్, జూలై 2 :** ‘ఒకటికి నాలుగు రెట్లు డబ్బులు ఇస్తాం.. బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తాం’ అంటూ అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న 12 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్ వెల్లడించారు. ఏపీలోని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్‌రెడ్డి గత నెల 25న సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దోపిడీ ముఠాలోని సభ్యుడు ఏదో ఒక నంబర్‌కు ఫోన్ చేసి తన పేరు మహేందర్‌రెడ్డి, బాలగంగాధర్, చంద్రం, చంటిబాబు అని ఒకొకరికి ఒక్కో పేరు చెప్పేవాడు.రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటానని, తన అకౌంట్‌లో రూ.2 కోట్ల బ్లాక్ మనీ ఉందని, ఇన్‌కమ్‌ట్యాక్స్ సమస్యలు ఉన్నాయని, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చాలని చెప్పేవాడు. తనకు రూ.10 లక్షలు ఇస్తే.. రూ.40 లక్షలు ఇస్తానని మాయమాటలు చెప్పేవాడు. తన మాటలు నమ్మిన వారి వద్దకు తన మనిషిని ‘డమ్మీ చిల్డ్రన్స్ కరెన్సీ నోట్లు’ ఉన్న బ్యాగుతో పంపేవాడు. అవతలి వారు ఇచ్చిన



ఒరిజినల్ డబ్బు లెకబెట్టే సమయంలో నకిలీ పోలీసులు కార్లలో వెళ్లి వారిని దొంగనోట్ల వ్యాపారం చేస్తున్నారని, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అని బెదిరించి నగదు ఎత్తుకెళ్లేవారు.విశ్వసనీయ సమాచారం మేరకు.. ఈ డీల్ జరుగుతున్న జంగారంలో.. పోలీసులు రైడ్ చేశారు. ఏపీలోని ఏలూరు జిల్లా కలిదిండికి చెందిన చంటిబాబు, సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన వర్ధన్ (బెటాలియన్ కానిస్టేబుల్), ఏలూరు జిల్లా టీనర్సాపురానికి చెందిన సత్యనారాయణ, సత్తుపల్లి మండలం గంగారానికి చెందిన కేశవరావు (ఆర్ఎస్సై),సత్తుపల్లి మండలం తుంబూడమ్మీ చిల్డ్రన్స్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్టు ఏసీపీ వివరించారు.

# 'బ్లాక్ మనీని వైట్ చేస్తాం'- పోలీసుల వేషంలో దోపిడీ చేస్తున్న గ్యాంగ్ అరెస్ట్

కొందరు బ్లాక్‌మనీని వైట్‌గా మారుస్తామంటూ అమాయకులకు ఆశ చూపించారు. తర్వాత పోలీసుల వేషంలో వచ్చి వారిని బెదిరించి నగదు దోచుకున్న ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం 14 మంది నిందితులు ఉన్నారు. అందులో 12 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఫౌరేబి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఆ నిందితుల్లో ఆర్ఎస్సై, కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు తెలిపారు.ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 25న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్? రెడ్డి ఫిర్యాదు మేరకు ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి పట్టణ సీఐ టి. శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బందాలతో గాలింపు చర్యలను



చేపట్టారు. ఈ క్రమంలోనే గంగారం శివారులో నిర్వహిస్తున్న తనిఖీల్లో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో ఏలూరు జిల్లా వెంకటాపురానికి చెందిన ఈద చంటిబాబు ఈ ముఠాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు గుర్తించారు.

ఖాతాలో నగదు జమ చేస్తామని ఆశచూపించి దోపిడీ : రూ.10 లక్షలు ఇస్తే, రూ.40 లక్షలు ఇస్తామని ఆశ చూపించి బాధితులను అనుకున్న ప్రాంతానికి రప్పించారు. బాధితులు నగదు తీసుకొని వచ్చాక తర్వాత డమ్మీ కరెన్సీ నింపిన బ్యాగును వారికి ఇచ్చేవారు. అదే సమయానికి ముందు ప్రణాళిక ప్రకారం ముఠాలో ఉన్న కొందరు నిజమైన పోలీసులు, నకిలీ పోలీసులతో అక్కడికి వచ్చి దాడి చేసేవారు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల నుంచి నగదును లాక్కొని పరారయ్యేవారు. ఇలాంటివే చాలా మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముళ్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బైరా కేశవరావు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని ఏసీపీ పేర్కొన్నారు.నగదు, కార్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు : సత్తుపల్లి పోలీసులు నిందితుల నుంచి రూ.17.60 లక్షల నగదు, మూడు కార్లు, ఓ స్కూటీ, పోలీసు దుస్తులు, సెల్‌ఫోన్లు, బేడీలు, డమ్మీ కరెన్సీ నోట్ల బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. కేసును ఛేదించిన సత్తుపల్లి సీఐ టి. శ్రీహరి ఆధ్వర్యంలోని పోలీసు బృందాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు. వారికి రివార్డులు అందజేశారు. ప్రజలు బ్లాక్?మనీ మార్పిడి పేరుతో వచ్చే ఫోన్?కాల్స్?, భారీ లాభాల ఆఫర్లను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిపిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు.

# మహేశ్వరం, యాచారం మండలాల్లోని గ్రామస్థుల అభ్యర్థన

**మహేశ్వరం** రాబోయే 2–3 ఏళ్లలో ఫ్యూటర్ సిటీలో భారీగా కార్పొరేట్ సంస్థలు, ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టులు రాబోతున్నాయని చెబుతున్నారు. అందుకే తమ గ్రామాల ప్రజలు భారత్ ఫ్యూచర్ సిటీ డెవల ప్మెంట్ అథారిటీ కార్యాలయ అధికారులను అభ్యర్థిస్తున్నారు. గత నెల 10వ తేదీన సీఎం రేవంత్?రెడ్డి చేతుల మీదుగా ఫ్యూచర్? సిటీ కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం కందుకూరు, మహేశ్వరం మండలాల గ్రామస్థులు తమ గ్రామాలను విలీనం చేయా లని కోరారు. దీనికి వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి అక్కడికక్కడే వేదికపై విలీన ఉత్తర్వులపై సంతకం చేశారు. కందుకూరు మండలంలోని 11 గ్రామాలు, యాచారం మండలంలోని 4 గ్రామాలను విలీనం చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భవిష్యత్తులో మేలు జరుగుతుందన్న భావన : మీర్‌ఖాన్‌పేటలోని భారత ఫ్యూచర్?౯ సిటీ ఆఫీసులను చూశాక అధికారుల చేపట్టినున్న అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకున్నాక సమీప గ్రామాల్లోని



ప్రజలకు తమ గ్రామాలనూ విలీనం చేసుకుంటే భవిష్యత్తులో మేలు జరుగుతుందన్న భావన కలిగింది. ఆయా గ్రామాల సర్పంచుల ద్వారా తీర్మానాలు చేసుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు తీర్మాన ప్రతులను సమర్పిస్తున్నారు. మొదటి ఫేజ్‌లో 15 గ్రామాల ప్రజలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్?ను కలిసి తమ అభ్యర్థనలను సమర్పించగా కలెక్టర్? కార్యాలయ అధికారులు వాటి వివరాలను పురపాలకశాఖకు పంపించారు. గత నెల 16న పురపాలకశాఖ అధికారులు 15 గ్రామాలను విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఫ్యూచర్? సిటీ పరిధిలోని గ్రామాల సంఖ్య 71కి చేరింది.

# ఎమ్మెల్యే కాలె యాదయ్య హఠావో కాంగ్రెస్ పార్టీకో బచావో



**హైదరాబాద్:**కాలె యాదయ్య()హఠావో కాంగ్రెస్ పార్టీకో బచావో అంటూ ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ భవన్ ఎదుట నిరసనకు దిగారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏ పార్టీలో ఉన్నాడో కూడా చెప్పకుండా కనీసం కాంగ్రెస్ కండువా కూడా కప్పుకోవడం లేదని కార్యకర్తల ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్ల నుంచి పార్టీని నమ్ముకొని పని చేస్తున్న తమకు కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదని వాపోయారు. నిన్నగాక మొన్న వచ్చిన కాలె యాదయ్య అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని పోకుండా ఇష్టారీతిగా వ్యహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదయ్య చెర నుంచి కాంగ్రెస్ పార్టీని కాపాడాలని గాంధీ భవన్ ఎదుట ఆందోళన చేపట్టారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం - రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు!

**హైదరాబాద్:**వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉన్నట్లు సూచించారు."వాయువ్య బంగాళాఖాతంలో ప్రెజర్ అల్పపీడనం ప్రభావం ఏర్పడింది. ఇది సగటున 7.4 కి.మీ ఎత్తు వరకు ఉండి ఆ ఎత్తు పెరిగే కొద్ది ఇది నైరుతి దిక్కుకి వాలి ఉంది. దాని వల్ల ఉత్తర తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు , పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కూడా పడే అవకాశం ఉంది. ఈసారి అల్పపీడనం ఏర్పడినట్లయితే ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. ఇవాళ భారీ వర్ష సూచన జారీ చేశాము. రేపు, ఎల్లుండి పలు



జిల్లాలకు అతి భారీ వర్షాలు పడనున్నాయి. మొత్తంగా ఉత్తర తెలంగాణకు మూడు రోజుల వరకు భారీ, అతి భారీ వర్ష సూచన ఉంది" – శ్రీనివాస్ రావు, వాతావరణశాఖ అధికారిఈ జిల్లాలకు అరెంజ్ అలర్ట్ : దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ తో పాటు నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు ఎల్లో అలర్ట్? జారీ చేశారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో ఆరెంజ్? అలర్ట్? జారీ చేశారు. అలాగే కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ బాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు.ఈ నెల 7 తరవాతే : ఆదివారం అదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్? చేయగా, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఇక హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి రాష్ట్రంలో పొడి బారిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు."ఈ అల్పపీడనం రానున్న రెండు రోజుల్లో మరింత మార్క్‌డ్ అవుతుంది. కానీ తెలంగాణకు దూరంగా జరిగే అవకాశం కూడా ఉంటుంది. మూడు రోజుల పాటే దీని ప్రభావం ఉండే అవకాశం ఉంది. దక్షిణ, మధ్య తెలంగాణలో ఆకాశం మేఘావృతం కావడంతో మెస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉంది'

# రాష్ట్రవ్యాప్తంగా ఆ బస్సులన్నీ బంద్,

**హైదరాబాద్:**ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేస్తూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రామ్ కింద నడుస్తున్న జేబీఎమ్ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ బస్సుల సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల వరుసగా హై వోల్టేజ్ బ్యాటరీలకు సంబంధించిన ఫైర్ యాక్సిడెంట్‌లు జరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. జూన్ 21వ తేదీన కరీంనగర్ సమీపంలోని అలుగునూర్ వద్ద జేబీఎమ్ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం జరిగిన ఘటనపై సమగ్ర రిపోర్ట్ ఇంకా రాకముందే మరో ఘటన వెలుగులోకి రావడంతో ఆర్టీసీ అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రయాణికులు, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా అన్ని డిపోల పరిధిలో నడుస్తున్న జేబీఎమ్ బస్సులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది.





ప్రస్తుతం తెలంగాణలో జేబీఎమ్ కంపెనీకి చెందిన సుమారు వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు ఉండగా.. వాటిలో దాదాపు 500 బస్సులు హైదరాబాద్ నగరానికి వెలుపల వివిధ డిపోల నుంచి సర్వీసులను నడుపుతు న్నాయి. అయితే ఈ నిర్ణయం జేబీఎమ్ బస్సులకు మాత్రమే పరిమితం అని.. ఇతర కంపె నీలకు చెందిన ఎలక్ట్రిక్ బస్సుల భద్రతపై ఎలాంటి అనుమానాలు లేవని.. అవి యథావిధిగా సర్వీసులు కొనసాగిస్తాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు.ఈ ఘటనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జేబీఎమ్ సంస్థను ఇప్పటికే టీజీఎస్ఆర్టీసీ ఆదేశించింది. ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించడం.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకునే శాశ్వత నివారణ చర్యలు.. హై వోల్టేజ్ బ్యాటరీల ఫిట్‌నెస్ సర్టిఫికేషన్, హైదరాబాద్ బస్ భవన్‌లో ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ ఏర్పాటు వంటి అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించింఆర్టీసీ ఆదేశాల మేరకు జేబీఎమ్ సంస్థ తన టెక్నికల్ టీమ్‌లను రంగంలోకి దించింది. బ్యాటరీ వ్యవస్థలో ఏర్పడిన లోపాలను గుర్తించేందుకు చైనా నుంచి ప్రత్యేక బ్యాటరీ నిపుణులను కూడా రప్పించి పరిశీలనలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. బస్సుల్లో అగ్ని ప్రమాదాలు జరగడానికి దారితీసిన పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించి.. అవసరమైన మార్పులు చేపట్టే పనులు కొనసాగుతున్నాయి.జేబీఎమ్ సంస్థ సమర్పించే టీజీఎస్ఆర్టీసీ ఉనఅవసరమైన మార్పులు చేపట్టే పనులు ్నతాధికారుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలించనుంది. సంస్థ నిర్దేశించిన అన్ని కండిషన్లు పూర్తిగా అమలు అయ్యాయని నిర్ధారించిన తర్వాతే.. నడపడానికి బస్సు అనుకూలంగా ఉందని జేబీఎమ్ టెక్నికల్ టీమ్ ధ్రువీకరించిన బస్సులను మాత్రమే తిరిగి రోడ్డెక్కించనున్నారు. ప్రజా రవాణా వ్యవస్థపై ప్రయాణికులకు పూర్తి భద్రత, రక్షణ, నమ్మకం ఉండేలా ప్రాధాన్యం ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ బస్సులను వినియోగిస్తున్న ప్రయాణికులు ప్రత్యామ్నాయ సర్వీసులను వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# హోటల్ గ్రాండ్ లాడ్జ్‌లో యువతి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్** :లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటల్ గ్రాండ్ లాడ్జ్‌లో యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. అల్వాల్‌కు చెందిన రేణుకకు (26) గోల్కొండ ప్రాంతానికి చెందిన ఆరీఫ్?తో (34) పరిచయం ఉంది. ఈ క్రమంలో ఇద్దరూ గురువారం రాత్రి హోటల్‌లో రూమ్ నం.1611ను బుక్ చేసుకున్నారు. అనంతరం బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి రేణుక ఉరివేసుకుని ఉందని ఆరీఫ్ హోటల్ సిబ్బందికి తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే రేణుకది ఆత్మహత్య కాదని, హత్యేనని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆరీఫ్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి, ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. హత్యా ఆత్మహత్యా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాల ఆధా రంగా పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయని పోలీసులు





తెలిపారు.అసలేం జరిగిందంటే : పోలీసుల వివరాల ప్రకారం, ఆరీఫ్, రేణుకా ఇద్దరు కలసి గురువారం ఉదయం 4 గంటల సమయానికి హోటల్? వీ గ్రాండ్‌కు వచ్చారు. ఆ రోజంతా వాళ్లు కలిసే ఉన్నారు. గురువారం రాత్రి 10 గంటలకు ఆరీఫ్, పిల్లర్ నెం. 102 వద్ద ఓ ఫంక్షన్? ఉందని చెప్పి రేణుకకు ఫుడ్ ఆర్డర్ పెట్టి బయటికి వెళ్లాడు. కాసేపటికి ఆమె ఫుడ్, వాటర్ బాటిల్ తీసుకుంది.

# జమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా మహా కుంభాభిషేకం

**ఎర్రుపాలెం, జూలై 03 :**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జీర్ణోద్ధరణ, ధ్వజ ప్రతిష్ఠ సహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 7 గంటలకు ప్రాతఃకాల అర్చనలు, చతుర్వేద పారాయణాలు చేశారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వా మి వారికి, ఆలయ విమాన గోపురానికి శ్రీ శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతి తీర్థ మహాస్వామి వారి కరకమల సజాతులైన శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది.మహా కుంభాభిషేకం అనంతరం జగద్గురువులు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర



అన్నదాన సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయదేవ శర్మ, సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళమాత స్టేడియం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలినినో ప్రభావంపై ముందుచూపు లేని రేవంత్ సర్కార్.

**హైదరాబాద్ :** ముంచుకొస్తున్న ఎలినినో ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌కు చీమకుట్టినట్లయినే లేదని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించకపోతే రాష్ట్ర ప్రజలకు తీవ్ర గడ్డు పరిస్థితులే ఎదుర్కొనవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో రిజర్వాయర్లను నీటితో నింపుకోవడం, పొదుపుగా నీటి వాడకంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సీడబ్లూసీ నివేదికల ప్రకారం మేడిగడ్డ నుంచి సముద్రంలోకి ప్రతిరోజు టీఎంసీ నీరు సముద్రంలో కలసి పోతుందని వెల్లడించారు. గడిచిన నెలరోజుల్లో పది టీఎంసీల నీరు సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా సముద్రంలో కలిసిపోయిందని పేర్కొన్నారు. కుంగిన మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టక జాప్యం చేస్తు గోదావరి నీటిని సముద్రంపాలు చేస్తున్నారని విమర్శించారు.వచ్చే వేసవికాలంలో తీవ్ర నీటి





ఎద్దడి నెలకొనే ప్రమాదముందని స్వయాన వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.మరమ్మతులు చేపడితే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న కుట్రతో ఆయన మేడిగడ్డను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఏకైక జీవనాధారమని , దానిపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యంగా కరీంనగర్, వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ, శ్రీదర్‌బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ ముఖ్యమంత్రి వద్ద కాళేశ్వరం మరమ్మతులపై ఎందుకు సీఎంను ప్రశ్నించడం లేదని అన్నారు. ఇప్పటికైన అన్నారం వద్ద ఇసుకతో మేట వేస్తే కన్నెపల్లి పంపుహౌస్ వరకు నీళ్లను మళ్లించవచ్చని అన్నారు. మోటార్లు ఆన్ చేస్తే కేసీఆర్ ( ఖజ= ) పేరు వస్తుందన్న కుట్రతో రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఉంటే మూడు నెలల్లో మేడిగడ్డ పూర్తయి నీటితో నిండి తెలంగాణ కళకళలాడేదని వివరించారు. తుమ్మడిహెట్టికి రెండు నెలల్లో కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చి సంవత్సరమైనా ఎందుకు అనుమతి తీసుకురాలేదని ప్రశ్నించారు. మేడిగడ్డ పై భాగంలో కురుస్తున్న వర్షాల వల్ల పెద్ద ఎత్తున నీటి ప్రవాహం మేడిగడ్డకు వస్తుందని , రేపటి నుంచి ప్రతి రోజు 5 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోయే అవకాశముందని తెలిపారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో హార్దిక్ పాండ్యా.



ఐపీఎల్ క్రికెట్ అభిమానుల్లో ప్రస్తుతం ఒకే ఒక్క వార్త విపరీతంగా హల్‌చల్ చేస్తోంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను రాబోయే సీజన్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ ట్రేడ్ చేసుకోబోతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ ఊహాగానాలపై తాజాగా సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ అసలు నిజానిజాలను వెల్లడించారు.ట్రేడింగ్ రేసులో చెన్నై.. సోషల్ మీడియాలో ప్రకంపనలు..గత ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్‌కు అంతగా కలిసి రాలేదు. కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో పాటు జట్టులో అంతర్గత విభేదాలు ఉన్నాయనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే హార్దిక్ పాండ్యా ముంబై జట్టును వీడాలని చూస్తున్నట్లు, ఆయనను దక్కించుకోవడానికి కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్‌తో పాటు మరో ఐదు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నట్లు ప్రచారం సాగింది. అందులో ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ పేరు ప్రముఖంగా వినిపించింది. చెన్నై జట్టుకు ఒక అగ్రశ్రేణి ఆల్‌రౌండర్ అవసరం ఉండటంతో, అభిమానులు కూడా హార్దిక్ రాకను నిజమేనని నమ్మారు. సీఎస్కే సీఈఓతో పాండ్యా ఉన్న పాత ఫోటోలను నెట్టింట వైరల్ చేస్తూ రచ్చ చేశారు.పుకార్లకు చెక్ పెట్టిన కాశీ విశ్వనాథన్.ఈ సంచలన వార్తలపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ ఇవన్నీ కేవలం పుకార్లేనని కొట్టిపారేశారు. ప్రస్తుతం తాము ఎలాంటి సమీక్షా సమావేశాలు నిర్వహించలేదని స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఒక క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ, "గత సీజన్ ప్రదర్శనపై మా జట్టు ఇంకా ఎలాంటి విశ్లేషణ చేయలేదు. మేజర్ లీగ్ క్రికెట్ ముగిసిన తర్వాతే దీనిపై దృష్టి పెడతాం. మేము ఇప్పటివరకు హార్దిక్ పాండ్యాతో కానీ, ముంబై ఇండియన్స్ యాజమాన్యంతో కానీ మాట్లాడలేదు. సామాజిక మాధ్యమాల్లో ముంబైని వీడాలని హార్దిక్ ఎందుకు అనుకుంటున్నారు? ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో హార్దిక్ పాండ్యాకు పరిస్థితులు అనుకూలంగా లేవనేది బహిరంగ రహస్యం. గత సీజన్‌లో జట్టు రెండు గ్రూపులుగా విడిపోయిందని, ఆటగాళ్లు కెప్టెన్ వ్యూహాలకు సహకరించలేదనే చర్చ నడిచింది. దీనికి తోడు అభిమానుల నుంచి వచ్చిన తీవ్రమైన ప్రతికూలత, ఒత్తిడి కారణంగా ఆయన ముంబై జట్టు నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకుని, మరో జట్టులో కీలక పాత్ర భావిస్తున్నట్లు క్రీడా వర్గాల సమాచారం.ఐపీఎల్ ట్రేడింగ్ విండో తెరుచుకునే సమయంలో ఇలాంటి సంచలన వార్తలు రావడం సహజమే. సీఎస్కే యాజమాన్యం అధికారికంగా ఈ వార్తలను ఖండించినప్పటికీ, మెగా వేలం మరియు ట్రేడింగ్ ప్రక్రియ ముగిసే వరకు హార్దిక్ పాండ్యా భవిష్యత్తు ఎటు వైపు సాగుతుందనేది ఆసక్తికరంగా మారింది. క్రికెట్ ప్రపంచంలో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు కాబట్టి, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# ఎందుకు పరుగెత్తలేదురా. పిచ్‌పైనే గొడవ పడ్డ ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ..

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినప్పటికీ, మైదానంలో జరిగిన ఒక ఆసక్తికర సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తోంది. టీమిండియా ఇన్నింగ్స్ మొత్తం ముగిసిన తర్వాత వర్షం పడటంతో ఆటను నిలిపివేశారు. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 24 బంతుల్లోనే 59 పరుగులతో ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 6 పరుగులకే భారత్ 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన సమయంలో అభిషేక్ ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఓపెనర్ సంజూ శాంసన్ కేవలం 1 రన్ చేసి అవుట్ కాగా, అదే ఓవర్లో ఇషాన్ కిషన్ రనౌట్ అయ్యాడు. ఆ రనౌట్ తర్వాత అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మధ్య జరిగిన గొడవ స్టంప్ మైక్‌లో రికార్డైంది.అసలు మైదానంలో ఏం జరిగిందంటే?ఇన్నింగ్స్ రెండో ఓవర్ వేసిన ఇంగ్లాండ్ బౌలర్ బంతిని సంజూ శాంసన్ పాయింట్ దిశగా కొట్టి క్యాచ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కిషన్, అదే ఓవర్ చివరి బంతిని తేలికపాటి చేతులతో ఆడి రన్ కోసం ముందుకు పరుగెత్తాడు. అయితే బంతి నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి వెళ్లడాన్ని గమనించిన నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న అభిషేక్ శర్మ రన్ రావద్దంటూ గట్టిగా అరుస్తూ నిరాకరించాడు.




అప్పటికే సగం క్రీజు దాటేసిన ఇషాన్ కిషన్ మళ్లీ వెనక్కి తిరిగేలోపే ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మెరుపు వేగంతో వికెట్లపైకి త్రో విసిరాడు. ఇషాన్ కిషన్ వికెట్లను కాపాడుకోవడానికి డైవ్ చేసినప్పటికీ లాభం లేకపోయింది. థర్డ్ అంపైర్ ఇషాన్ అవుట్ అయినట్లు ప్రకటించాడు.స్టంప్ మైక్‌లో రికార్డైన ంభాషణనిజానికి ఆ బంతికి రన్ తీయడం చాలా ప్రమాదకరం. అభిషేక్ శర్మ ముందే వద్దు అని గట్టిగా అరిచినప్పటికీ ఇషాన్ కిషన్ వినకుండా ముందుకు దూకాడు. అయితే ఈ రనౌట్‌ను థర్డ్ అంపైర్ స్క్రీన్‌పై చెక్ చేస్తున్న సమయంలో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ దగ్గరకు వెళ్లాడు. అప్పుడు వారిద్దరి మధ్య జరిగిన మాటల యుద్ధం స్టంప్ మైక్ ద్వారా బయటకు వచ్చింది.

# లండన్ వేటకు కింగ్ కోహ్లీ రెడీ

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశలో గాయపడి క్రికెట్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ, తాజాగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కీలకమైన ఫిట్‌నెస్ పరీక్షలో విజయం సాధించాడు. దీంతో వచ్చే నెలలో ఇంగ్లాండ్ గడ్డపై జరగబోయే వన్డే సిరీస్‌లో అతడు బరిలోకి దిగడం ఖాయమైంది.అభిమానుల్లో జోష్.. గాయం నుంచి కోలుకున్న రారాజు..రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతున్న సమయంలో విరాట్ కోహ్లీకి తొడకండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) అయింది. ఈ గాయం కారణంగానే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. అయితే, ఇంగ్లాండ్ టూర్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో కోహ్లీ పేరును చేర్చినప్పటికీ, అతడి ఎంపిక అనేది ఫిట్‌నెస్ నిరూపించుకోవడంపైనే ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. తాజాగా సోమవారం జరిగిన ఈ ఫిట్‌నెస్ పరీక్షను కింగ్ కోహ్లీ విజయవంతంగా పూర్తి చేయడంతో సెలెక్టర్లతో



పాటు కోట్లాది మంది అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.మూడో నంబర్‌లో కింగ్ రీఎంట్రీ.. మారనున్న సమీకరణాలు.విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ సాధించడంతో ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారనుంది. భారత క్రికెట్ బోర్డు వర్గాల సమాచారం ప్రకారం.. ఇంగ్లాండ్‌పై టాప్ ఆర్డర్‌లో ఎటువంటి ప్రయోగాలు ఉండవు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మలు ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ప్రారంభిస్తుండగా, విరాట్ కోహ్లీ తన సంప్రదాయ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు రానున్నాడు. కోహ్లీ జట్టులోకి రావడంతో, గత సిరీస్‌లో అతడి స్థానంలో ఆడి శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు.15 వేల పరుగుల మైలురాయిపై కన్ను..!ఈ ఇంగ్లాండ్ వన్డే సిరీస్ విరాట్ కోహ్లీ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయికి వేదిక కానుంది. వన్డే క్రికెట్ చరిత్రలో 15,000 పరుగుల మార్కును అందుకోవడానికి కోహ్లీ కేవలం 203 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతమున్న ఫామ్ ప్రకారం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోనే కింగ్ కోహ్లీ ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జూలై 14

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఇటీవల తగ్గినట్లే తగ్గిన ధరలు.. ఆ తర్వాత పెరుగుతుండటం వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ప్రతిరోజు గోల్డ్, సిల్వర్ ధరల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటాయన్న విషయం తెలిసిందే.. అయితే.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, పలు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఇటీవల తగ్గిన ధరలు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (జూన్ 23, 2026 ) ఉదయం 6 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ.10 పెరిగి.. రూ.1,46,520 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ.10 మేర పెరిగి.. రూ.1,34,310 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 తగ్గి రూ.2,49,900 లు గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాననగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,46,520, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,34,310 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900



ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,46,520, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,34,310 ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,670, 22 క్యారెట్ల ధర రూ.1,34,460 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,46,520, 22 క్యారెట్ల ధర రూ.1,34,310 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.148,360, 22 క్యారెట్ల ధర రూ.1,35,990 ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,520, 22 క్యారెట్ల ధర రూ.1,34,310 ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# బ్యాంక్ లోన్ కావాలా? ఇకపై సిబిల్ ఒక్కటి సరిపోదు.. ఇవి కూడా ఉండాల్సిందే! లేదంటే రిజెక్టే!




ఒకప్పుడు బ్యాంకుల్లో లోన్ తీసుకోవాలంటే జస్ట్ సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉంటే సరిపోయేది. సిబిల్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉండి, సరైన పత్రాలు ఉంటే ఈజీగా లోన్ దొరికేది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రస్తుత కేవలం 750 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్నంత మాత్రాన లోన్ వచ్చేస్తుందనుకుంటే పొరపాటే. లోన్ మంజూరు చేయడానికి బ్యాంకులు సిబిల్ స్కోర్‌తో పాటు ఇతర ముఖ్యమైన అంశాలను కూడా పరిశీలిస్తున్నాయి. అవేంటో చూద్దాం పదండి

లోన్ ఇచ్చే ముందు బ్యాంకులు చూసే ఇతర అంశాలుప్రస్తుతం బ్యాంకులు, ఆర్థిక సంస్థలు క్రెడిట్ స్కోర్‌తో పాటు లోన్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి యొక్క పూర్తి ప్రొఫైల్‌ను కూడా చూస్తున్నాయి. వాటిలో ముఖ్యంగా మీ ఆదాయం స్థిరంగా ఉందా లేదా ప్రస్తుతం మీపై ఏవైనా లోన్స్ ఉన్నాయా? మీరు ఏం జాబ్ చేస్తున్నారు. మీరు ఇంతకుముందు ఎలాంటి లోన్స్ తీసుకున్నారు.. అలా తీసుకున్న లోన్స్ సరిగ్గా కడుతున్నారా లేదా అనే అన్నింటిని పరిగణలోకి తీసుకొని బ్యాంక్స్ లోన్ మంజూరు చేస్తున్నాయి.మీ సిబిల్ బాగున్నా లోన్ రాకపోవడానికి కారణాలు ఇవేఅస్థిరమైన ఆదాయం: లోన్ ఇచ్చే ముందు బ్యాంకులు దరఖాస్తుదారునికి వచ్చే క్రమబద్ధమైన ఆదాయాన్ని చూస్తాయి. ఆదాయంలో హెచ్చుతగ్గులు ఉంటే లోన్ రిజెక్ట్ అయ్యే అవకాశం ఉంది.ఎక్కువ లోన్స్: లోన్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి ఇప్పటికే తన నెలవారీ ఆదాయంలో 40 నుండి 50 శాతం వరకు పాత ఈఎంఐల కోసమే ఖర్చు చేస్తుంటే, బ్యాంకులు అతన్ని అప్పులపై ఎక్కువగా ఆధారపడే వ్యక్తిగా పరిగణిస్తాయి. దీనివల్ల కొత్త లోన్ వచ్చే అవకాశం తగ్గుతుంది.ఉద్యోగంలో స్థిరత్వం: మీరు తరచూ ఉద్యోగాలు మారడం, స్థిరంగా ఒక దగ్గర ఉద్యోగం చేయకుంటే, సరైన ఆదాయ ఆధారాలు లేకుండా స్వయం ఉపాధి చేసుకుంటే కూడా లోన్ రిజెక్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.సిబిల్ రిపోర్టులో తప్పులు: సిబిల్ నివేదికలో వ్యక్తిగత వివరాలు తప్పుగా ఉండటం లేదా గతంలో తీసుకున్న లోన్లను పూర్తిగా సెటిల్ చేయకపోవడం వంటివి కూడా లోన్ రిజెక్ట్ కావడానికి ముఖ్య కారణాలు అవుతాయి. కాబట్టి, మీ సిబిల్ స్కోర్ ఎంత బాగున్నా.. పైన పేర్కొన్న విషయాలలో లోపాలు ఉంటే బ్యాంకులు మీ లోన్ అప్లికేషన్‌ను తిరస్కరించే అవకాశం ఉంది.

# లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ సడెన్ షాక్.. అమల్లోకి రానున్న కఠిన రూల్స్..

మీ క్రెడిట్ స్కోర్ 730 కంటే తక్కువగా ఉందా..? అయితే మీకు లోన్లు రావడం ఇక కష్టం కావొచ్చు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలను అమల్లోకి తీస్నుకురానుంది. ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ పేరుతో కొత్త రూల్స్‌ను ఆర్బీఐ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచిఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నియమాలతో 730 కంటే సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు మరింత కఠి నిబంధనలు విధించారు. దీంతో క్రెడిట్ హిస్టరీ సరిగ్గా లేకపోయినా, తక్కువగా ఉన్నా రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుంది.సిబిల్ తక్కువుంటే రుణం కష్టమేఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (జుజూ) డైరెక్షన్- 2026 ఫ్రేమ్‌వర్క్‌ను ఆర్బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణల ప్రకారం 730 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు రుణాలు పొందే విషయంలో కఠినమైన పరిశీలనను ఎదుర్కొంటారు. అధిక వడ్డీ రేట్లు, అదనపు పూచీకత్తు సమర్పించడం వంటి సమస్యలు రావొచ్చు. దేశంలోని రుణ దరఖాస్తుదారులలో 62 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం బ్యాంకులు రుణ డిఫాల్ట్‌లు జరిగిన తర్వాతే స్పందిస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు భవిష్యత్ డేటాను ఉపయోగించి రుణగ్రహీత రిస్క్‌ను




నిరంతరం అంచనా వేస్తాయి. ఈఎంఐ ఆలస్యంగా చేయడం, అస్థిరమైన ఆదాయ సరళి, క్రెడిట్ వినియోగంలో ఆకస్మిక పెరుగుదల వంటి వాటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమే

కొత్త రూల్స్ వల్ల 730 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్న సుమారు 7 కోట్ల ప్రీమియం కస్టమర్లకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. వీరికి బహుమతులు అందించడంతో పాటు పోటీతత్వంతో కూడిన ఆర్థిక ఉత్పత్తుల పూర్తి శ్రేణితో సేవలు అందిస్తారు. మిగతా అందరికీ రుణం అందటం కష్టంగా మారవచ్చు. అయితే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు, స్టెప్-అప్ లోన్ ఉత్పత్తులు, సూక్ష్మ రుణ మార్గాలు వంటి వాటిని తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారి కోసం అందుబాటులో ఉంచను న్నారు. ప్రటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమేకొత్త రూల్స్ వల్ల 730 కరస్తుతం బ్యాంకులు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా తమకు నమ్మకమైన కస్టమర్‌గా ఎక్కువ కాలం పాటు కొనసాగుతుంటే రుణాలు చేస్తున్నాయి. కానీ రానున్న రోజుల్లో ఈ విధా నంలో రుణాలు పొందటం కష్టం కావొచ్చు. ఆర్బీఐ నియమాలు అందుకు అనుమతించవు.



## 10వ తరగతి క్లాస్ కూడా పాస్ కాలేదు.. కానీ ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.

హీరోయిన్స్ గా రాణించడం అంటే అంత ఈజా కాదు. అవకాశాలు రావడమే కష్టం.. అయితే వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే కష్టం. చాలా మంది హీరోయిన్స్ తమ నటనతో ప్రేక్షకులను కట్టిపడేస్తూ హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. చాలా మంది అందాల తారలు చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయ్యారు. అవుతున్నారు కూడా.. అలాగే కొంతమంది ముద్దుగుమ్మలు పెద్దగా చదువుకోకపోయినా సెలబ్రేటీలుగా మారి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా పెద్దగా చదువుకోకపోయినా ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగింది. ఈ స్టార్ హీరోయిన్ పదోవ తరగతి కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు. చాలా మంది అభిమాన హీరోయిన్ ఆమె. ఆమె పేరు చెప్తే కుర్రకారు కేరింతలు కొడతారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా పెద్దగా చదువుకోకపోయినా ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగింది. ఈ స్టార్ హీరోయిన్ పదోవ తరగతి కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు. చాలా మంది అభిమాన హీరోయిన్ ఆమె. ఆమె పేరు చెప్తే కుర్రకారు కేరింతలు కొడతారు. తెలుగులో వెంకటేష్, బాలకృష్ణ లాంటి లెజెండ్ యాక్టర్స్ సరసన నటించి మెప్పించింది ఆ బ్యూటీ . కానీ ఆమె టాలీవుడ్ భామ కాదు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న ఆ అమ్మడు.. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు కత్రినా

## హైదరాబాద్‌లో 20 కోట్ల లగ్జరీ విల్లా ఉందా?

యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించింది స్రవంతి చొక్కారపు. తన చురుకైన మాటలు, అందంతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షోతోనూ ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం టీవీ ప్రోగ్రామ్స్, రియాలిటీ షోస్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సినిమా ఈవెంట్స్, అవార్డు వేడుకలు.. ఇలా సినిమా ఇండస్ట్రీకి సంబంధించి ఏ కార్యక్రమంలోనైనా స్రవంతి నే కనిపిస్తోంది. కాగా ఎప్పుడూ ట్రెడిషినల్ దుస్తులతో గ్లామరస్ గా కనిపించే ఈ యాంకరమ్మ భారీగా సంపాదిస్తోందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే రూ. 20 కోట్లతో హైదరాబాద్‌లో ఒక లగ్జరీ ఇల్లు కూడా కొనేసిందని వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై స్వయంగా క్లారిటీ ఇచ్చింది స్రవంతి. ఇటీవల గోదారి గట్టుపైన సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో యాంకర్ మంజూష మాట్లాడుతూ.. నీ గురించి బాగా వైరల్ అయిన ఫేక్ న్యూస్ చెప్పమని స్రవంతిని అడిగింది. దీనికి ఆమె నాకు 20 కోట్ల విల్లా ఉందని వచ్చిందని చెప్పింది. అసలు అలాంటిది ఎక్కడుంది, 20 కోట్లు కాదు కదా? కనీసం 2 కోట్లు విలువ చేసే విల్లా కూడా లేదని ఆన్సర్ ఇచ్చిందీ స్టార్ యాంకరమ్మ. అయితే మరి నీ మెడలో ఉన్న నెక్లెస్ ఒరిజనలేనా? అని యాంకర్ అడగ్గా.. ఒరిజినలే కాకపోతే ఇది బ్రాండ్ అండార్స్‌మెంట్ అని చెప్పింది స్రవంతి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతుండగా.. తనకు ఎలాంటి లగ్జరీ విల్లా లేదని స్రవంతి ఒక్క ముక్కలో క్లారిటీగా చెప్పేసింది. ఇదే సమయంలో భవిష్యత్‌లో మంచి ఇల్లు కొనాలనే ఆకాంక్ష అందరికీ ఉంటుందని ఆమె తెలిపింది.కాగా అనంతపురం జిల్లా కదిరికి చెందిన స్రవంతి.. చిన్న వయసులోనే హైదరాబాద్‌కు వచ్చేసింది. తొలుత హాస్టల్‌లో తర్వాత హోస్ట్ గానూ తన ట్యాలెంట్ ప్రూవ్ చేసుకుంది. పుష్ప ది రైజ్ రిలీజ్ సందర్భంగా అల్లు అర్జున్- సుకుమార్‌లతో చిత్తూరు యాసలో మాట్లాడుతూ స్రవంతి చేసిన ఇంటర్వ్యూ బాగా హైలెట్ అయ్యింది. దీంతో ఈ ముద్దుగుమ్మ పేరు మార్మోగిపోయింది. ప్రస్తుతం ఈ యాంకరమ్మ పలు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా ఉంటోంది.



## సీఎం విజయ్ చివరి సినిమాకు సెన్సార్ క్లియరెన్స్!






అన్నీ అనుకున్నట్లుగా జరిగి ఉంటే దలపతి విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలై ఆరు నెలలు అయ్యేది. మొదట ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని ప్రణాళికలు వేసుకున్నారు. అయితే వివిధ కారణాల వల్ల ఈ చిత్రం వాయిదా పడింది. ఇప్పటివరకు చిత్ర బృందం ఇంకా అధికారిక ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో విజయ్ ఫ్యాన్స్ బాగా నిరాశలో ఉన్నారు. దీనికి తోడు ఈ సినిమా గురించి అధికారిక సమాచారం లేకపోవడంతో, సోషల్ మీడియాలో కొత్త పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా వార్తలు వచ్చాయి. అంతకుముందు, విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా జూన్‌లో విడుదల అవుతుందని చెప్పారు. అయితే, అలా జరగలేదు. ఇప్పుడు వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం జన నాయగన్ చిత్రానికి సెన్సార్ పూర్తయిందని వార్తలు వస్తున్నాయి. విజయ్ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'ఎ' సర్టిఫికేట్ లభించిందని తెలుస్తోంది. దీంతో ఈ సినిమా జూలై మధ్యలో విడుదల కావచ్చని అంచనా వేస్తున్నారు.కొన్ని నివేదికల ప్రకారం జననాయగన్ చిత్రం ఆగస్టు 7న విడుదలయ్యే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు. కాగా ఈ సినిమా పైరసీ ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. దీంతో వీలైనంత త్వరగా ఈ సినిమాను రిలీజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. అయితే ఈ వార్తలకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లభించలేదు. ఈ చిత్రం జూన్‌లో విడుదలవుతుందన్న మునుపటి వార్తలు కూడా అవాస్తవమే. ఈ గందరగోళాన్ని తొలగించేందుకు, నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ త్వరలోనే అధికారిక తేదీని ప్రకటించే అవకాశం ఉంది. హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ సినిమాలో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

## రెండు సర్జరీలు.. 48 కుట్లు



అఖిల్ అక్కినేని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా లెనిన్. ఏజెంట్ తర్వాత ఏకంగా మూడేళ్లు గ్యాప్ తీసుకుని మరీ ఈ సినిమా చేశాడీ అక్కినేని అందగాడు. మురళీ కిశోర్ తెరకెక్కించిన లెనిన్ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, ట్రైలర్ కంటెంట్ మూవీపై అంచనాలు పెంచేసింది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న లెనిన్ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో చిత్ర బృందం బిజీ బిజీగా ఉంటోంది. హీరో, హీరోయిన్లు అఖిల్, భాగ్యశ్రీ బోర్సేలు కూడా చురుగ్గా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.ఈ క్రమంలో రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూకు హాజరైన అఖిల్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే మూడేళ్లు గ్యాప్ ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో వివరించాడు.'ఏజెంట్' సినిమా తర్వాత వరసగా సినిమాలు చేయాలనుకున్నాను. కానీ ఆ సినిమా విడుదలైన మూడు నెలలకు ప్రమాదవశాత్తు బాత్రూంలో జారి పడ్డాను. నా చేతికి గాజు ముక్కలు బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్ర చికిత్సలు జరిగాయి. మొత్తం 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టింది. ఇలా మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై చాలా కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను' అని అఖిల్ చెప్పుకొచ్చారు.



## క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్డే (జఎత్ష్ట్రఖు రాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్డే (జఎత్ష్ట్రఖు రాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాష్ట్రుష్ట్రఅ ఝంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాష్ట్రుష్ట్రఅ ఝంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా

## చేతికి కట్టుతో ఫోటో షేర్ చేసిన టాలీవుడ్ హీరో..



పైన ఫోటోలో కనిపిస్తున్న హీరో ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో విపరతీమైన ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా వరుస హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. తాజాగా తన కొత్త సినిమా కోసం తన బాడీ మేకోవర్ పూర్తిగా మార్చేశాడు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ తన ఇన్ స్టా ఖాతాలో షేర్ చేయగా.. న్యూలుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఇంతకీ అతడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఈ హీరో మరెవరో కాదండి.. న్యాచురల్ స్టార్ నాని. అసిస్టెంట్ డైరెక్టర్ గా సినీ రంగంలోకి అడుగుపెట్టిన నాని.. అష్టా చెమ్మా సినిమాతో హీరోగా మారారు. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్నారు. తన ప్రతిభతో తక్కువ సమయంలోనే మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం నాని డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ సినిమా కోసం నాని లుక్ పూర్తిగా మార్చేశారు.ఇదిలా ఉంటే.. తాజాగా నాని తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరలవుతున్నాయి. అందులో నాని లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. లాంగ్ హెయిర్.. గుబురు గడ్డం, స్టన్నింగ్ బాడీ లుక్ తో కనిపించారు నాని. అలాగే ఆ ఫోటోలలో నాని ఎడమచేతి మోచేతికి పెద్ద బ్యాండేజ్ కట్టి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఫోటోస్ షేర్ చేస్తూ.. "ఘాయల్ హూ.. ఇస్లీయే ఘాతక్ హూ" (గాయపడ్డాను.. అందుకే మరింత ప్రమాదకరంగా మారాను) అంటూ ఒక పవర్‌ఫుల్ దురంధర్ సినిమా డైలాగ్‌ను క్యాప్షన్‌గా జోడించారు. జూలై నెలను ఇలాంటి ఒక క్రేజీ అప్‌డేట్‌తో ప్రారంభించిన నాని, త్వరలోనే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ గాయం సినిమా షూటింగ్ సమయంలో జరిగిందా లేదా మరేదైనా కారణమా అనే విషయంపై నాని ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇక నాని లుక్ చూసి ఫైర్ అంటూ ఎమోజీస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. మరోవైపు, నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.